


RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం




కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 257 ఆదివారం, అక్టోబర్ 04 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

## మానకొండూరు సహకార సంఘంలో నిధుల లూటీ యత్నం...

# రూ. 26 లక్షలతో కమిషన్ల కోసం కట్టడాలు!

- జనరల్ బాడీ తీర్మానం లేదు.. సభ్యుల అనుమతి అంతకంటే లేదు
- కేడీసీసీ బ్యాంకు అద్దె భవనంపై నిబంధనలకు విరుద్ధంగా పిఐసి చైర్మన్ ఏకపక్ష నిర్మాణం
- "మాకు ఈ భవనంతో ఎలాంటి అవసరం లేదు" స్పష్టం చేసిన బ్యాంక్ అధికారులు
- రైతులు, సంఘ సభ్యుల నుండి ప్రజా సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత.. విచారణకు డిమాండ్

**కరీంనగర్ జోర్దార్. ప్రతినిధి అక్టోబర్ 03:** మానకొండూరు మండల కేంద్రంలోని సహకార సంఘంలో అభివృద్ధి ముసుగులో నిధుల దోపిడీకి తెరలేచింది. ఎలాంటి అవసరం లేకపోయినా, కేవలం వ్యక్తిగత కమిషన్ల కక్కుర్తి కోసం రూ. 26 లక్షల భారీ అంచనాతో చేపట్టందకు ఏకపక్ష నిర్మాణంపై స్థానికంగా తీవ్ర దుమారం రేగుతోంది. సంఘ సభ్యుల ప్రమేయం లేకుండా, జనరల్ బాడీ ఆమోదం పొందకుండానే పిఐసి కమిటీ అధ్యక్షులు ఈ అక్రమ పనులకు




శ్రీకారం చుట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**వివాదాస్పద నిర్మాణ వెనుక అసలు నిజాలు:**

సంఘ పరిధిలో కేడీసీసీ బ్యాంకుకు అద్దెకు ఇచ్చిన భవనం పైభాగంలో నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర్మాణ పనులను చే పట్టేందుకు ఇందులో భాగంగా ఇప్పటికే పనుల నిమిత్తం కంకర, ఇసుక వంటి నిర్మాణ సామగ్రిని సైతం అక్కడికి చేర్చారు.?బ్యాంక్ అధికారుల స్పష్టతతో బట్టబయలు: ఈ నిర్మాణంపై రైతులు, సంఘ సభ్యులు కేడీసీసీ బ్యాంకు మేనేజర్ ను కలిసి ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. “మా బ్యాంకు అవసరాల కోసం ఈ భవనం గానీ, నిర్మాణం గానీ ఎలాంటి ఉపయోగం లేదు. అద్దెకు తీసుకోవాలని మేమింతవరకు ఎవరినీ కోరలేదు” అని బ్యాంక్ అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం కేడీసీసీ బ్యాంకుకు పూర్తిస్థాయి పాల కవర్గం లేకపోవడంతో అధికారాలన్నీ జిల్లా కలెక్టర్ గారి ఆధీ నంలో ఉన్నాయి. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకున్న పిఐసి చైర్మ న్, నిబంధనలను తుంగలో తొక్కి సొంత ప్రయోజనాల కోసం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి.

**రైతులు, సంఘ సభ్యుల హెచ్చరిక:**

సహకార సంఘం నిధులను రైతు సంక్షేమానికి వాడాల్సింది పోయి, కమిషన్ల కోసం ఇలాంటి పనికిరాని నిర్మాణాల పేరుతో నిధులను స్వాహా చేయడానికి ప్రయత్నించడంపై రైతులు, సంఘ సభ్యులు ప్రజా సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈ అక్రమ నిర్మాణ పనులను నిలిపివేయాలని, ఉన్నత స్థాయి విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## పిల్లల ఆన్‌లైన్ భద్రతకు

# ప్రత్యేక ఫ్రేమ్‌వర్




**హైదరాబాద్ :** డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెల ంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందిం చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారుల ను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగా హన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదిం పులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిం చాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్న ట్లు తెలిపారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సీఎం కీలక సూచనలు చేశారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనించేటప్పుడు తీర్పు లిచ్చేలా కాకుండా ఆసక్తిగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. “క్యూరియస్‌గా ఉండండి, జడ్జ్‌మెంటల్‌గా కాదు” అని ఆయన హితవు పలికారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే భరోసా సెంటర్లు, దేశంలోనే మొదటి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు, సైబర్‌హర్ యాప్ వంటివి సమర్థంగా పనిచేస్తున్నాయని సీఎం గుర్తుచేశారు.

## ఇంటర్ కార్యదర్శి జర దేఖో కారు బిల్లు..

# పేరిట యాదగిరిమోసం చేసిన వరంగల్ డీఐఈవో ను సస్పెండ్ చేయాలి

### ఫేక్ రసీదులతో నిధుల దుర్వినియోగం..

**( వరంగల్ జోర్దార్ ప్రతినిధి)**

ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ వంటి పవిత్రమైన విద్యా కార్యక్రమానికి కేటాయించిన నిధులను దుర్వినియోగం చేస్తూ, స్కూటీ నంబర్ ను కారు నంబర్ గా చూపి రూ. 11,900 బిల్లు సృష్టించడం అత్యంత దారుణమైన అవినీతికి నిదర్శనం. 380 కిలోమీటర్లకు అద్దె, డీజిల్, టోల్, డ్రైవర్ చార్జీల పేరుతో శ్రీ అశోక ట్రావెల్స్ పేరుతో పొందిన రసీదు పూర్తిగా కల్పితమని తేలడం అధికార దుర్వినియోగానికి పరాకాష్ట.

**. ఇది తప్పిదం కాదు.. విధానం**

గత ఏడాది స్పాట్ వాల్యుయేషన్ లో కూడా ఇదే తరహాలో పలు ఫేక్ బిల్లులు సృష్టించి డబ్బులు కాజేశారనే ఆరోపణలు ఉండటం, ఇది పొరపాటు కాదు, అలవాటుగా మారిన అవినీతి విధానమని స్పష్టం చేస్తోంది. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన అధికారే ఇలా వ్యవహరించడం విద్యాశాఖ ప్రతిష్టకు భంగం.




**. ఫిర్యాదులను తొక్కిపెడుతున్న వైనం**

ఉద్యోగులు ఇంటర్ బోర్డు సెక్రటరీకి, జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు లేకపోవడం ఆందోళనకరం. అడ్డు చెప్పిన వారిపై తప్పుడు అభియోగాలు మోపి వేధిస్తున్నారనే ఆరోపణ, కార్యాలయంలో భయానక వాతావరణాన్ని సూచిస్తోంది. బోర్డు సెక్రటరీ సమావేశంలో మందలించడంతోనే సరిపెట్టడం సరిపోదు.

**4. డిమాండ్**

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ఇంటర్ బోర్డు సెక్రటరీ స్వతంత్ర విచారణ జరిపి, బిల్లుల వాస్తవికతను, ట్రావెల్స్ సంస్థ ప్రమే యాన్ని తేల్చాలి. నిధుల దుర్వినియోగంపై క్రిమినల్ చర్యలతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు, విద్యావేత్తలు డిమాండ్ చేస్తున్నారు.

## వచ్చే ఎన్నికల్లో పోటీపై మంత్రి ఉత్తమ్

# కీలక ప్రకటన



**హైదరాబాద్, అక్టోబరు 3 :** వచ్చే ఎన్నికల్లో పోటీపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. డీ లిమిటెషన్ జరిగితే తుంగతుర్తిలో పోటీ చేస్తారనే ప్రచారాన్ని ఆయన ఖండించారు. హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి ఉత్తమ్ (శనివారం) చిట్‌చాట్ చేశారు. హుజూర్‌నగర్ నుంచే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఈ విషయంలో సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు.తుంగతుర్తిలోని తాను పుట్టిన స్వగ్రామం తాటిపాములలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూడు బ్యారేజీల్లో మొత్తం డిజైన్ సమస్య అయితే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని తేల్చిచెప్పారు. నిర్మాణ సంస్థల పరిధిలో ఏదైనా సమస్యలు ఉంటే వాళ్లే నిధులు ఖర్చు చేస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ‘ఒకరి స్థానంలో మరొకరు’ పాఠాలు?

- ఉపాధ్యాయుడి స్థానంలో ప్రైవేటు వ్యక్తితో బోధన సాగుతోందన్న ఆరోపణలు
- నాలుగు నెలలుగా ఇదే తంతు? అధికారిక అనుమతి ఉందా.. ఉన్నతాధికారులకు తెలుసా?

**(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)**

హైదరాబాద్‌లోని ఆలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధనా విధుల నిర్వహణపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2025లో గణిత జూనియర్ అధ్యాపకుడిగా నియమితులైన ఓ అధ్యాపకుడు ఉప విద్యాశాఖాధికారి స్థాయి పదవికి సంబంధించిన పోటీ పరీక్షకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఆయన స్థానంలో ఓ ప్రైవేటు వ్యక్తి ద్వారా విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారం గత నాలుగు నెలలుగా కొనసాగుతున్నట్లు సమాచారం.ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు బోధించాల్సిన బాధ్యత అధికారికంగా నియమితులైన అధ్యాపకుడిదే. అయితే ఆయన స్థానంలో ప్రైవేటు వ్యక్తితో పాఠాలు చెప్పిస్తున్నారనే ఆరోపణలు నిజమైతే, ఇందుకు ఏ నిబంధనల ప్రకారం అనుమతి ఇచ్చారన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

**అధికారిక అనుమతి ఉందా?**

అధ్యాపకుడి స్థానంలో మరొక వ్యక్తితో తరగతులు నిర్వహించేందుకు కళాశాల ప్రధానాచార్యులు ఏమైనా అధికారిక అనుమతి ఇచ్చారా? ఇచ్చి ఉంటే అందుకు ఆధారమైన నిబంధనలు ఏమిటి? సంబంధిత ఉన్నతాధికారుల అనుమతి తీసుకున్నారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.అదేవిధం గా, ప్రభుత్వ కళాశాలలో బోధనా బాధ్యతలను ప్రైవేటు వ్యక్తికి అప్పగించే అవకాశం నిబంధనల్లో ఉందా? ఉంటే దానికి సంబంధించిన విధివిధానాలు ఏమిటి? అనే అంశాలపై కూడా




స్పష్టత అవసరమని విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**పక్కనే ఉన్న కార్యాలయానికీ తెలియదా?**

ఆలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సమీపంలోనే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయం ఉన్నప్పటికీ, ఇలాంటి వ్యవహారం కొనసాగుతున్నట్లు సమాచారం బయటకు రావడం పర్యవేక్షణ వ్యవస్థపై కూడా ప్రశ్నలు రేకెత్తిస్తోంది. కళాశాలలో బోధనా ప్రక్రియ సక్రమంగా జరుగుతోందా? అధ్యాపకుల హాజరు, తరగతుల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న బోధనను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారా? అన్నది తేలాల్సి ఉంది.

**విద్యార్థుల విద్యా హక్కుపై ప్రభావం?**

ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన, నిబంధనల ప్రకారం బోధన అందించడం ప్రభుత్వ బాధ్యత. ఒక అధ్యాపకుడి స్థానంలో అనధికారికంగా మరొక వ్యక్తి పాఠాలు చెబుతున్నట్లయితే, ఆ బోధనకు బాధ్యత ఎవరిది? విద్యార్థుల విద్యా ప్రమాణాలకు ఎవరు జవాబుదారీ? అన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది.అయితే ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన అంశాలు ఆరోపణల స్థాయిలోనే ఉన్నందున, వాటిని నిర్ధారిం చాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే. కళాశాల యాజమాన్యం, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వ కళాశాలలో బోధనకు సంబంధించిన వ్యవహారం కావడంతో దీనిపై పారదర్శకతతో విచారణ జరిపి, వాస్తవాలు ఏమిటో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక వర్గాలకు స్పష్టం చేయాలని పలువురు కోరుతున్నారు.

ఆరోపణలు కాదు... వాస్తవాలు కావాలి.

అనుమానాలు కాదు... స్పష్టత కావాలి.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిబంధనల అమలుతో పాటు పారదర్శకత కూడా ఉండాలి.

### 22-ఎ సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

# భూముల రిజిస్ట్రేషన్లకు గ్రీన్‌సిగ్నల్



**హైదరాబాద్, అక్టోబర్ 3:** తెలంగాణలో భూ సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. నాలా అను మతి లేకుండా నివాస వినియోగంలోకి వచ్చిన పట్టా భూముల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమ మైంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటన విడుదల చేశారు. మెమో నెం. 48062/1/2026 ద్వారా జారీ అయిన ఈ ఉత్తర్వుల ద్వారా.. నాలా రుసుము చెల్లించి అర్హత ఉన్న భూములను రిజిస్టర్ చేసుకోవడానికి వీలు కల్పించారు. ఇప్పటికే జీవో 118, జీవో 76, ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సుల మేరకు పలు ఉత్తర్వులు జారీ చేయ గా, తాజాగా జీహెచ్‌ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు ఉన్న 22-ఎ ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమ తినిచ్చారు.ఈ నిర్ణయాలన్నింటినీ క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తి చిత్తశుద్ధితో అమలు చేయాలని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న యూఎల్‌సీ , నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమ స్యలను త్వరితగతిన పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ సంస్కరణల అమలుపై రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని.. అర్హులైన దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్ణీత కాలపరిమితిలోగా సేవలు అందించాలని ఆయన తేల్చిచెప్పారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

## అనారోగ్యంతో బాధపడుతున్న
## బాబురావుకు 2.50 లక్షల ఎల్ఓసీ



హైదరాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామ సర్పంచ్ గువ్వాడి లక్ష్మి భర్త గువ్వాడి బాబురావు ఆరోగ్య సమస్యలతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆయన వైద్య ఖర్చుల కోసం రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మంజూరైన రూ.2.50 లక్షల ఎల్ఓసీని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అందజేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాబురావు త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు. సహకారం అందించిన సీఎం రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వొడితల ప్రణవ్‌లకు బాబురావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కోతుల బెడద నుంచి
## పట్టణ ప్రజలను కాపాడాలి




■ మున్సిపల్ చైర్‌పర్సన్‌కు బీసీ జేఏసీ నాయకుల వినతి

హుజురాబాద్,జోర్దార్ ప్రతినిది:హుజురాబాద్ పట్టణ ప్రజలను కోతుల బెడద నుంచి కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ బీసీ జేఏసీ నాయకులు మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా కోతుల బెడదతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు, ప్రాణభయానికి గురవుతున్నారని తెలిపారు. పట్టణానికి దూరంగా ఉన్న ప్రభుత్వ స్థలంలో పండ్ల మొక్కలు పెంచి, కోతులను పట్టణం నుంచి తరలించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.
కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, ఉపాధ్యక్షులు మామునూరు ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతికుమార్, బీసీ జాతీయ సంక్షేమ సంఘం మహిళా జనరల్ సెక్రటరీ దేవసాని ప్రియదర్శిని, రామ్ సారయ్య, దాట్ల ప్రభాకర్, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భీమారం మున్సిపల్ సిబ్బంది
## కుటుంబానికి జక్కుల రజిత అండ




హసన్ పర్తి,జోర్దార్ ప్రతినిధి:భీమారం గ్రామానికి చెందిన మున్సిపల్ సిబ్బంది సంగాల భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటానని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కుల పెద్దలు సంగాల కోటేశ్వర్, సంగాల రాజమౌళి, సంగాల పరమేష్, సంగాల రవి, కొండపలకల భాస్క ర్, రేణిగుంట్ల సురేష్, సంగాల బాబు, డీజే అనిల్, సంగాల సునీల్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యాసంగి రైతులకు రాయితీ విత్తనాలు

జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:యాసంగి సీజన్‌లో పంటలు సాగు చేసే రైతులకు రాయితీపై విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వడ్డేపల్లి వ్యవసాయ అధికారి జే. రాధ తెలిపారు. పప్పుశనగ, మొక్కజొన్న, జొన్న, మినుముల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.
విత్తనాలు పొందేందుకు రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, రైతు నమోదు గుర్తింపు కార్డుతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. విత్తన నిల్వలు పరిమితంగా ఉన్నందున సోమవారం మండల వ్యవసాయ కార్యాలయంలో పొందాలని కోరారు.

## శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకే
# పోలీస్ నాకాబంది

■ బెల్లంపల్లి వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసరావు.



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకే, పోలీసు శాఖ ఆకస్మిక నాకాబంది నిర్వహిస్తున్నామని, వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు.
పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం మంచిర్యాల జోన్ పరిధిలో స్థానిక పోలీసు అధికారులు, ఆకస్మికంగా ఎక్కడికక్కడ నాక బందీ నిర్వహించి వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు.
అక్రమ రవాణా, గంజాయి,ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడం, అనుమానిత వ్యక్తులను, వాహనాలను గుర్తించడం, దొంగతనాలు,చైన్ స్నాచింగ్ వంటి నేరాలను నియంత్రించడం, అవాంఛనీయ సంఘటనలను నివారించడమే ప్రధాన లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.
బిల్లంపల్లి పట్టణంలోని బజారు ఏరియాలో నాకాబంది సమయంలో అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను ఆపి సమగ్రంగా తనిఖీ చేశారు.వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్,పొల్యూషన్ సర్టిఫికేట్ తదితర పత్రాలను పరిశీలించారు.
డ్రంక్ అండ్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, సరైన వాహన పత్రాలు లేకుండా ప్రయాణించడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి,జరిమానాలు విధించారు.
వాహనదారులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.
మంచిర్యాల జోన్‌లో శాంతిభద్రతలను కాపాడటంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ఇలాంటి నాకాబంది, వాహన తనిఖీలను రాబోయే రోజుల్లోను మరింత కఠినంగా కొనసాగిస్తామని తెలిపారు.
ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని, మంచిర్యాల జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## అధిక లోడుతో గ్రానైట్ లారీలు..
## గ్రామస్తుల ఆగ్రహం



సైదాపూర్,జోర్దార్ ప్రతినిధి:సైదాపూర్ మండలంలోని గ్రానైట్ క్యారీల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో లారీలు రాకపోకలు సాగించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సైదాపూర్, ఘణపూర్, ఆకునూర్, జాగిరిపల్లి పరిసర గ్రామాల్లో అర్ధరాత్రి వేళల్లోనూ లారీలు వేగంగాతిరుగుతుండటంతో ప్రజలు వాటిని అడ్డుకుంటున్నారు.
భారీ గ్రానైట్ రాళ్లను తరలిస్తున్న లారీల కారణంగా గ్రామీణ రహదారులు గుంతలమయంగా మారి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ప్రమాదాల నివారణకు అధిక లోడుతో వెళ్లే లారీలపై చర్యలు తీసుకోవడంతో పాటు దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## గజెల్లీ మోహన్ కు గౌరవ డాక్టరేట్



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న, గజ్జెల్లి మోహన్ కు, రాజస్థాన్ సన్రైజ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది.
పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ప్రొఫెసర్ యోగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో "పరిపాలన- నైతికత, పరిపాలన- నిర్ణయీకరణ నైతికత పాత్ర: ఒక పరిశీలన"అనే అంశంపై పరిశోధన చేసి యూనివర్సిటీకి సమర్పించగా, ఎక్స్టర్నల్ ఎక్స్పర్ట్ డాక్టర్ గీత యాదవ్, వైవా నిర్వహించి సంతృప్తి చెంది, డాక్టరేట్ పట్టాను అందించినట్లు తెలిపారు.
మోహన్‌కు డాక్టరేటు పట్టా లభించడంతో కళాశాల ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ, డాక్టరేట్ లభించడం ఎంతో ఆనందంగా ఉందని, డాక్టరేట్ సాధించేందుకు తనకు సహాయ సహకారాలు అందించిన కళాశాల లెక్చరర్లు, సిబ్బంది, మిత్రులు, కుటుంబ సభ్యులు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇది నా ఒక్కని విజయం కాదని, అందరి విజయమని అన్నారు.

## ఆదివాసుల భూములు, హక్కులను పరిరక్షించాలి



చింతూరు,జోర్దార్ బ్యూరో:పోలవరం జిల్లా చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని చింతూరు డివిజన్ ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపింది. అనంతరం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పీఓకు వినతిపత్రం అందజేశారు.
ఆదివాసి సంక్షేమ పరిషత్ చింతూరు డివిజన్ కన్వీనర్ కారం రవి మాట్లాడుతూ.. నాన్-ట్రైబల్స్ బినామీ పేర్లతో ఆదివాసుల భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. ఐదవ షెడ్యూల్ చట్టాలను ఉల్లంఘిస్తూ ఆదివాసి భూముల్లో వేలాది ఎకరాల్లో జామాయిల్ తోటలు ఏర్పాటు చేస్తున్న చర్యలను అరికట్టి, భూములను పరిరక్షించాలని కోరారు.
పీసా గ్రామసభలను బలోపేతం చేసి వాటికి ఉన్న చట్టబద్ధమైన అధికారాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఏజెన్సీలోని గట్టు కోయ ఆదివాసులకు పెన్షన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ల్యాండ్ టు ల్యాండ్ ఆర్అండ్ఆర్, డీకేటీ భూములకు సంబంధించిన నష్టపరిహారాన్ని త్వరగా చెల్లించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రవ్వ ప్రసాద్, సరియం రాజ్ కుమార్, మడివి రాజు, దుబి లక్ష్మణ్, కుంజ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో
## సేవా సంకల్ప అభియాన్



హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా 23వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు సందర్శించారు. అంగన్‌వాడీలో చిన్నారులకు అందుతున్న సేవలను పరిశీలించి, వారితో ముచ్చటించారు. చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లను సన్మానించారు.ఈ సందర్భంగా తూర్పాటి రాజు మాట్లాడుతూ.. చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర కీలకమన్నారు. మహిళా, శిశు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా గర్భిణులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కన్వీనర్, 10వ వార్డు కౌన్సిలర్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కొలుగూరి సుమలత, జిల్లా కార్యవర్గ సభ్యుడు గంగిశెట్టి ప్రభాకర్, సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్, అంకటి వాసు, బొడిగ రాధ, యాట రాజేష్ ఖన్నా, దాసరి వీరయ్య, తూర్పాటి రామచంద్రం, పర్థం విజయ్, పురాణం కృష్ణ, తూర్పాటి ఐలయ్య, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## లాభాల వాటా 40 శాతం, పి ఎల్ ఆర్ బోనస్
## ప్రకటించి వెంటనే అందించాలి



■ టిఎన్టియుసి నాయకుల డిమాండ్.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:సింగరేణి కార్మికులకు ప్రతి సంవత్సరం వచ్చిన లాభాల్లో వాటాను ప్రకటించి ఇచ్చే ఆనవాయితీ ఉందని, 25-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసినందుకు వచ్చిన లాభాల్లో 40 శాతం వాటాను ప్రకటించి, పి ఎల్ ఆర్ బోనస్ ను, పెంచి వెంటనే అందించాలని టిఎన్టియుసి నాయకులు డిమాండ్ చేశారు.
శనివారం బెల్లంపల్లి డివిజన్లోని కైరిగూడ ఓపెన్ కాస్ట్ గని పై గేట్ మీటింగ్ నిర్వహించి, ఎస్ ఒ యం,కు వినతి పత్రం అందజేశారు.
అనంతరం వారు మాట్లాడుతూ, సింగరేణి యజమాన్యం వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, 40 శాతం వాటా కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలనీ, దీపావళి కి ముందు ఇచ్చే ప్రాఫిట్ లింక్డ్ రివార్డ్ పి ఎల్ ఆర్, బోనస్ ఒక లక్ష 15 వేలకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి యజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించకుండా ఆర్థిక సంవత్సరం ముగిసి 5 నెలలు గడుస్తున్నప్పటికీ, సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి 60 మిలియన్ టన్నులు నిర్ణయించగా, 58 మిలియన్ల టన్నులు ఉత్పత్తి సాధించిందని, వచ్చిన వాస్తవ లాభాల వాటాను ప్రకటించి, చెల్లించే తేదీని ఖరారు చేయాలని,కాంట్రాక్ట్ కార్మికులకు గత సంవత్సరం 5వేల రూపాయలు చెల్లించారని, పర్మనెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.
లేనియెడల టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో అన్ని జిఎమ్ కార్యాలయాల ముందు నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో టి, మణి రామ్ సింగ్, డి చంద్రమౌళి, ఓ జీవరత్నం, బొల్లు మల్లయ్య, గజ్జె దుర్గయ్య, ఎన్, పుల్లయ్య, డి అంజయ్య, సిహెచ్ కిష్టయ్య, గుర్రం గంగయ్య, ఎండి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

ఆదివారం,
అక్టోబర్ 04 2026



# సహారా బాధితుల డబ్బులని ఇప్పించి ఆదుకోవాలీ

- **కరీంనగర్ పర్యటనకు వస్తున్న కేంద్ర మంత్రి అమిత్ షా కు బాధితుల విజ్ఞప్తి.**




**మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:**కాయ కష్టం చేసి , కూలి నాలి చేసి రేపటి భవిష్యత్తు కోసం, పిల్లల చదువులకు , పెళ్లిళ్ల కోసం , గూడు కట్టుకోవడానికి కూడపెట్టుకున్న ప్రతి రూపా యిని, సహారా ఇండియా సంస్థ లో డిపాజిట్ చేసి, కాల పరిమితి దాటిపోయి 3-4 ఏళ్లు గడుస్తున్నా, డిపాజిట్ చేసిన డబ్బులను వెంటనే చెల్లించే విధంగా ఆదివారం కరీంనగర్ పర్యటనకు వస్తున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా,కు సహారా బాధితులు విజ్ఞప్తి చేశారు.
మంచిర్యాల జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన సహారా బాధితుల సమావేశంలో సహారా బాది, తుడు, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా 13 కోట్ల సహారా బాధితులకు 2 లక్షల కోట్ల డబ్బులను చెల్లించాల్సి ఉండగా, సంవత్సరాలు గడుస్తున్నా డబ్బులు చెల్లించక పోవడంతో డిపాజిట్ దారులు ఎంతో మంది ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్యలు చేసుకు న్నారని , సహారా సంస్థ లో విధులు నిర్వహి ంచిన 16 లక్షల మంది సిబ్బంది ఎదురుకునే సమస్యలను సైతం మంత్రి పరిష్కరించాలని, విజ్ఞప్తి చేశారు.
రాష్ట్ర, జిల్లాల బీజేపీ నాయకులు , ఎంపీ , ఎంఎల్ఏ లు సహారా బాధితుల సమస్యను మంత్రి అమిత్ షా, దృష్టికి తీసుకెళ్లి సహారా బాధితుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో బాధితులు పులి కృష్ణ , రమేష్, మురహరి , ఆర్ రమేష్ లాల్ తది తరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ల సేవలకు ఆదివాసీల వినూత్న కృతజ్ఞత

**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిది:**తమ సమస్యలను పరిష్కరించి, ఇళ్ల స్థలాలు, మౌలిక వసతులు కల్పించిన కలెక్టర్లకు ఆదివాసీలు వినూ ఊళ్నో త్నంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి సేవలను గుర్తుచేసుకుంటూ తమ నివాస ప్రాంతాలకు కలెక్టర్ల పేర్లు పెట్టుకున్నారు.
ఆదిలాబాద్ గ్రామీణ మండలం పాత చించు ఘాట్‌లో వర్షాకాలంలో వరదలతో ఇబ్బందులు పడుతున్న గోండు ఆదివాసీల సమస్యలను అప్పటి కలెక్టర్ దివ్యదేవరాజన్ పరిష్కరించారు. ఐదెకరాల స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణంతో పాటు పాఠశాల, తాగునీరు, విద్యుత్, రోడ్లు, ఇతర వసతులు కల్పించడంతో ఆ ప్రాంతానికి ఆదివాసీలు దివ్య గూడెం గా పేరు పెట్టారు. అదేవిధంగా పిప్పల్‌ధరి పరిధిలోని దహిగూ డలో ఇళ్ల నిర్మాణానికి స్థల సమస్యను పరిష్క రించిన కలెక్టర్ రాజర్షి షా,17 కుటుంబాలకు ప్రభుత్వ భూమిలో ఇళ్ల పట్టాలు అందించారు. తాగునీరు, విద్యుత్, రోడ్లు, మురుగు కాలువల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. దీంతో ఆయ నకు కృతజ్ఞతగా ఆ ప్రాంతానికి రాజర్షి షా





గూడెంగా పేరు పెట్టారు.అధికారుల మానవీయ చొరవకు ఈ రెండు ఘటనలు నిదర్శనంగా నిలిచాయి.

# స్వచ్ఛభారత్ రూపకల్పనలో సింగరేణి కుటుంబాలన్ని భాగస్వామ్యం కావాలి

- **మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ.**





**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**స్వచ్ఛ తెలంగాణ లక్ష్యాన్ని సాధిస్తూ, స్వచ్ఛభారత్ రూప కల్పనలో సింగరేణి కుటుంబాలన్ని భాగస్వామ్యం కావాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పిలుపునిచ్చారు.
శనివారం కార్యాలయ ఆవరణలో ప్రారంభ మైన "స్పెషల్ క్యాంపెయిన్ 6 " స్వచ్ఛ-స్వచ్ఛ భారత్" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు.
అనంతరం మాట్లాడుతూ, బాపూజీ కలలైనా స్వచ్ఛ భారత స్వప్నాన్ని సాకారం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందనీ, గాంధీజీ కేవ లం రాజకీయ స్వతంత్ర భారతమే కాకుండా, పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన దేశాన్ని ఆకాంక్షించారనీ, ఆయన స్ఫూర్తితో 'స్వచ్ఛ తెల ంగాణ' లక్ష్యాన్ని సాధిస్తూ, స్వచ్ఛ భారత్ రూపకల్పనలో సింగరేణి కుటుంబాలన్నీ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.
పరిసరాల అపరిశుభ్రత వలన వ్యాధులు ప్రబలుతాయని, ఇది మన ఆరోగ్యంతో పాటు సమాజ ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని, వారా నికి కనీసం రెండు గంటలైనా శ్రమదానం చేసి, మన ఇల్లు, పరిసరాలు, పని చేసే కార్యా లయాలను శుభ్రంగా ఉంచుకోవాలనీ, మనం పాటించే పరిశుభ్రత, క్రమశిక్షణ, రాబోయే భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.
పనిచేసే ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన, పరిశు భ్రమైన వాతావరణం ఉంటే, ఉద్యోగుల పని తీరు, ఉత్పాదకత మెరుగవుతాయని అన్నారు.
సింగరేణి అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పరిశుభ్రతను ఒక నిత్యకృ త్యంగా చేసుకుని, స్వచ్ఛమైన వాతావరణంలో "రక్షణతో కూడిన ఉత్పత్తి" నీ సాధించవచ్చని ఆకాంక్షించారు.
అనంతరం అధికారులు, ఉద్యోగులతో స్వచ్ఛ-స్వచ్ఛభారత్ (ప్రత్యేక క్యాంపెయిన్-6) ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, యూనియన్ నాయకు లు, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ వాడకమే భవితకు రక్ష



- **సౌర శక్తి వైపు ప్రతి ఒక్కరూ మళ్లాలి..**
- **కరీంనగర్ ట్రాన్స్‌కో ఎస్ఈ విజయేందర్ రెడ్డి**

**హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:**భవిష్యత్ తరాల ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సౌర (సోలార్) విద్యుత్ వినియోగం వైపు మళ్లాలని కరీంనగర్ జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తా లో 'శివ బాలాజీ సోలార్ ఏజెన్సీ' ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ వినియోగంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎస్ఈ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సాంప్రదాయ విద్యుత్ వనరు లైన బొగ్గు, నీటి నిల్వలు భవిష్యత్తులో క్రమంగా అడుగంటి తీవ్ర ఇంధన సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి ప్రసాదించిన సూర్యరశ్మి తరగని సం పద అని, భూమి ఉన్నంత కాలం లభించే ఈ సౌరశక్తిని వినియోగించుకోవడం ద్వారా విద్యు త్ కొరతను అధిగమించవచ్చని స్పష్టం చేశారు.సౌర విద్యుత్ వినియోగంపై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, పరిసరాల ప్రజలకు అవ గాహన కల్పించి చైతన్యపరచాలని ఆయన సూచించారు.ప్రజా ప్రయోజనార్థం ఇలాంటి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిన శివ బాలాజీ సోలార్ ఏజెన్సీ నిర్వాహకులను ఆయన అభిన ందించారు.ఈ సదస్సులో పట్టణ ప్రముఖు లు,స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి




- **మంత్రి లక్ష్మణ్ కుమార్**

**హైదరాబాద్,జోర్దార్ ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను డీబీఎఫ్ రాష్ట్ర నాయకులు శనివారం హైదరాబాద్‌లోని పరిశ్రమల భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మంత్రి మాట్లా డుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సంఘాలకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.
రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతోందని, ఇది దళిత పక్షపాత ప్రభుత్వ మని మంత్రి పేర్కొన్నారు.
కార్యక్రమంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, తెలంగాణ డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రైతు రమేష్ కుమార్, సర్వయ్య, ఆశ శ్రీరా ములు, మెట్ల శంకర్, గూడపు రాజేందర్ తది తరులు పాల్గొన్నారు.

# అనంతగిరి ఘాట్ ప్రమాదంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దిగ్భ్రాంతి

- **మృతుల కుటుంబాలకు సానుభూతి**
- **క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**



**వికారాబాద్,జోర్దార్ పేపర్ ప్రతినిధి:**వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ డౌన్‌లో ప్రైవేటు బస్సు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడంపై తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సాను భూతి తెలిపారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మృతుల కుటుంబాలను అన్ని వి ధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ ప్రమాద విషయం తెలిసిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.

# కాటం లచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించిన రామగిరి మండల నాయకులు

**పెద్దపల్లి జోర్దార్ ప్రతినిధి:**మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్, మాజీ సర్పంచ్ కాటం సత్యం సోద రుడు కాటం లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న రామగిరి మండల నాయకులు సుల్తాన్‌పూర్ గ్రామానికి చేరుకుని లచ్చయ్య భౌతికకాయానికి నివాళు లర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్ గంటా వెంకటరమణారెడ్డి, ప న్నూరు మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, నాయకులు బర్ల శ్రీనివాస్ తదితరులు



పాల్గొన్నారు.

# 9వ తరగతి సమాధాన పత్రాల మూల్యాంకనం ప్రారంభం



**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా విద్యాశాఖ సూచనల మేరకు హుజురా బాద్ స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థుల మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనం సమాధాన పత్రాల మూల్యాం కనం శనివారం ప్రారంభమైంది. ఈ ప్రక్రియ ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగనుంది. మం డల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల నియమ నిబంధనల ప్రకారమే మూల్యాంకనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 13 ఉన్నత పాఠశాలలకు చెంది న 245 మంది విద్యార్థుల సమాధాన పత్రా లను ఆరుగురు ఉపాధ్యాయులకు కేటాయించిన ట్లు చెప్పారు.క్యాంప్ ఇన్‌చార్జిగా ప్రధానోపాధ్యా యురాలు ఏ. శ్రీభవాని, సహాయకులుగా కొం పెల్లి సంజీవ్ వ్యవహరిస్తున్నారు. సీఆర్పీలు రాజిరెడ్డి, రవిబాబు, కేటాయించిన గణిత ఉపాధ్యాయులు మూల్యాంకనంలో పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యే నాగరాజుపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- **హసన్‌పర్తి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రశాంత్**
- **అసత్య ప్రచారాలను నమ్మొద్దని పిలుపు**



**హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిది:**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై సామాజిక మాధ్యమా లు,కొన్ని మీడియా ఛానళ్లలో వస్తున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హసన్‌పర్తి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రశాంత్ తెలిపారు.

దళిత నాయకుడిగా పోలీసు శాఖలో అంచెలం చెలుగా ఎదిగి ఐపీఎస్ అధికారిగా పదవీ విర మణ చేసిన నాగరాజు ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యేగా పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందారని అన్నారు.
నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజాదరణ పొందుతున్న ఆయనపై రాజకీయ దురుద్దేశంతో అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు.
నామినేటెడ్ పోస్టులు, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ పనుల్లో వాటాలు, కుటుంబ సభ్యుల జోక్యం వంటి అంశాలపై వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని ప్రశాంత్ పేర్కొన్నారు.
పార్టీ సీనియర్లు,కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఎమ్మెల్యే ముందుకు సాగుతు న్నారని తెలిపారు.
నిరాధారమైన వదంతులను ప్రచారం చేస్తున్నా రని, ప్రజలు,పార్టీ కార్యకర్తలు వాటిని నమ్మవ ద్దని కోరారు.
ఎమ్మెల్యేకు, ఎమ్మెల్యే పై తప్పుడు వార్తలు ప్రచురించిన మీడియా సంస్థలు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.
లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

# అక్కపాక రాజయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



- **శ్రీను బాబు సూచనల మేరకు పరామర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**రామగిరి జోర్దార్ ప్రతినిధి:** లద్నాపూర్ గ్రామానికి చెందిన అక్కపాక రాజయ్య ఇటీవల అనారో గ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీను బాబు సూచనల మేరకు రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
అనంతరం కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనం రామచంద్రరావు, ఉప సర్పంచ్ అద్దూరి శ్రీకాంత్, గ్రామ శాఖ అధ్య క్షుడు తొగరి చంద్రయ్య, మాజీ సర్పంచ్ కాసిపేట ఓదెలు, వార్డు సభ్యుడు మల్లారపు స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అద్దూరి ప్రవీణ్ వడ్ల, శ్రీనివాస్, రత్న రాజేశం, వేముల సత్యం, అక్కపాక వెంకటి తదితరులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆదివారం,
అక్టోబర్ 04 2026

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత



- కమలాపూర్ ఎస్సీ కాలనీలో సైడ్ కాలువలు, రోడ్ల శుభ్రత
- పాల్గొన్న తౌటం ఝాన్సీ రాణి

**కమలాపూర్,జోర్దార్ ప్రతినిధి:**కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, వార్డు మెంబర్ జన్ను బిక్షపతి, పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛంద పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం ఎస్సీ కాలనీలో సైడ్ కాలువలు, రోడ్లను శుభ్రం చేశారు. కార్యక్రమంలో తౌటం ఝాన్సీరాణి పాల్గొని పారిశుద్ధ్య పనులు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రోడ్లపై చెత్త, సైడ్ కాలువల్లో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించడం ద్వారా దోమల వల్ల వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు ప్రజలు, యువత, స్వచ్ఛంద సంస్థలు వారానికి ఒకరోజు స్వచ్ఛందంగా పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొంటే గ్రామాలు మరింత పరిశుభ్రంగా మారుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, జేపీసీ చైర్మన్ మౌటం సంపత్, వార్డు సభ్యులు పుల్ల ఐలయ్య, పుల్ల శ్రీనివాస్, మార్క అశోక్, తిరుపతి, రాజయ్య, గంధసిరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# భర్త రెండో పెళ్లి చేసుకున్నాడని భార్య నిరాహార దీక్ష

- ఇంటికి తాళం వేసి వెళ్లిపోయిన అత్తింటివారు
- తనకు, బిడ్డకు న్యాయం చేయాలని బాధితురాలి ఆందోళన




**రామగుండం జోర్దార్ ప్రతినిధి:**తనకు తెలియకుండా భర్త మరో యువతిని వివాహం చేసుకున్నాడని ఆరోపిస్తూ ఓ మహిళ అత్తింటి ఎదుట నిరాహార దీక్షకు దిగిన ఘటన పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పొట్టియాల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బాధితురాలు తన పుట్టింటి కుటుంబ సభ్యులతో కలిసి అత్తింటి ఎదుట ఆందోళనకు దిగడంతో.. అత్తింటివారు ఇంటికి తాళం వేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు.దీంతో తనకు, తన రెండేళ్ల కుమార్తెకు న్యాయం చేయాలని కోరుతూ బాధితురాలు అక్కడే ఫ్లెక్సీ ఏర్పాటు చేసి బైఠాయించింది.కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన కీర్తికి సుమారు నాలుగేళ్ల క్రితం పొట్టియాల గ్రామానికి చెందిన కుమారస్వామితో వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల పాప ఉంది. కొంతకాలంగా దంపతులు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు సమాచారం.అయితే తనకు తెలియకుండా భర్త కుమారస్వామి మరో యువతిని వివాహం చేసుకున్నాడని కీర్తి ఆరోపించింది. దీంతో తనకు, తన బిడ్డకు న్యాయం చేయాలని కోరుతూ పుట్టింటి వారితో కలిసి అత్తింటికి చేరుకుని నిరాహార దీక్ష చేపట్టింది.పోలీసుల జోక్యంవిషయం తెలుసుకున్న అంతర్గాం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితురాలితో మాట్లాడి నచ్చజెప్పి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

అనంతరం అత్తింటి వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. తనకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని బాధితురాలు పోలీసులను కోరుతోంది.

ఈ ఘటనపై పూర్తి వివరాలు, తదుపరి చర్యలపై పోలీసులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

# రియల్ హీరో స్మిత్ మచ్చర్



ఆకాశ యానంలో అనుకోని ఘటన
ఒక విద్రోహి తోటి పైలట్ దాడిలో
ఒళ్లంతా రక్తసిక్తమైన కానీ
వృత్తి ధర్మాన్ని వదలని స్మిత్ మచ్చర్
మనందరికీ ఒక రియల్ హీరో
ఊపిరిని బిగబట్టుకొని ప్రయాణికుల
ప్రాణాలను కాపాడిన ఆదర్శ పైలట్ అతడు
మేఘాల పైన వందల కిలోమీటర్ల వేగంతో
పరిగెత్తే విమానంలో ప్రయాణిస్తున్న వాళ్ళ
కుటుంబాల్లో ఆనందాన్ని నింపిన ధీరుడతడు
భారతీయుల గుండెల్లో నీ సాహస గాథను
చిరస్మరణీయమైన గేయంగా పాడుకుంటారు
నీ వీరోచితమైన పోరాటానికి మా సలాం...!



- గోపగాని రవీందర్
9440979882

# స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 6.0 నిర్వహణ



**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ లోని అన్ని ఏరియాలలో అక్టోబర్ 02 నుండి 31 వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 6.0 ను నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా ఆర్జీ త్రీ, ఎపిఎ జి.ఎం కార్యలయం నందు శనివారం నిర్వహించిన కార్యమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రతిజ్ఞ చేసి, కార్యాలయ పరిసర ప్రాంతాలను శుభ్ర పరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ శుభ్రపరచ వలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించి పడవేయడం, సరియైన పద్ధతులలో రికార్డులను బద్రపరచడం, తదితర అంశాల పై కార్యక్రమం నిర్వచించడం జరుగుతుందని, స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమములో అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 31 తేదీ వరకు అవసరమైన క్లీనింగ్ చేసి బద్రపర్చవలసిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, గుర్తించబడిన టార్గెట్ లను పూర్తి చేయడం, క్లీనింగ్ ముందు, తరువాత పోటోలను తీయడం వాటి రికార్డ్స్ బద్రపరచాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.
కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, అధికారుల సంఘం ప్రతినిధి బి.టి. మురళీకృష్ణ, ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.లక్ష్మీ నారాయణ, పర్యావరణ అధికారి ప్రశాంత్ జీవన్, విభాగ ధిపతులు ఎస్.రవి కుమార్, యండి.ఆసిఫ్ యాసిన్, ఆర్.రాజేశ్వరి, కె.శ్రీహర్ష, యండి. ఆసిఫ్,తో పాటు ఇత ర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షలలో విద్యార్థుల పరీక్ష ఫీజుల్లో అక్రమ వసూళ్లు

# స్కూల్ అసిస్టెంట్ సస్పెన్షన్

**వరంగల్ జోర్దార్ ప్రతినిధి:**వరంగల్ జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్ష ఫీజుల వ్యవహారంలో తీవ్ర అవకతవకలు వెలుగు చూశాయి. మట్టెవాడలోని జీహెచ్ఎస్‌కు చెందిన స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) వి. విజయ్‌బాబు మొత్తం 12 మంది విద్యార్థుల నుంచి అదనంగా ఫీజులు వసూలు చేసి, వాటిని సొసైటీకి జమ చేయలేదనే ఆరోపణలపై జిల్లా విద్యాశాఖాధికారి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**విద్యార్థులకు తీరని నష్టం**
ఆరోపణల సారాంశం ప్రకారం -- ఫీజులు చెల్లించినప్పటికీ సొసైటీకి జమ కాకపోవడంతో సంబంధిత విద్యార్థులు పరీక్షలకు హాజరుకాలేక ఒక విద్యా సంవత్సరాన్ని కోల్పోయారు. పరీక్ష ఫీజు చెల్లించి, సన్నద్ధమైన విద్యార్థులకు హాల్ టికెట్ రాకపోవడం వారి భవిష్యత్తుతో ముడిపడిన వ్యవహారంపై సమగ్ర విచారణకు జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశించారు.
**బాధ్యతా రాహిత్యం:** విద్యార్థుల నుంచి వసూలు చేసిన సొమ్మును సకాలంలో జమ చేయకపోవడం విధి నిర్వహణలో తీవ్ర లోపం.
**పర్యవేక్షణ లోపం:** ఫీజు వసూలు, జమ ప్రక్రియపై పాఠశాల స్థాయిలో, మండల, జిల్లా స్థాయిలో పర్యవేక్షణ ఎందుకు విఫలమైంది?

- విద్యార్థుల నష్టానికి బాధ్యత ఎవరిది? ఒక ఏడాది నష్టపోయిన 12 మంది విద్యార్థులకు న్యాయం ఎలా జరుగుతుంది? వారికి ప్రత్యేక పరీక్ష అవకాశం కల్పిస్తారా?

**అధికారుల స్పందన**
ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో విద్యాశాఖాధికారులు స్పందించి సస్పెన్షన్ వేటు వేశారు. విచారణలో తేలే అంశాల ఆధారంగా తదుపరి క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజులు, వాటి జమకు సంబంధించిన వివరాలపై దృష్టి సారించారు.

**డిమాండ్**
ఇది ఒక్క ఉద్యోగి తప్పిదంగా చూడకుండా, ఓపెన్ స్కూల్ ఫీజుల వసూలు వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలని విద్యావేత్తలు కోరుతున్నారు. నగదు వసూళ్లకు బదులు ఆన్‌లైన్ చెల్లింపులు, రసీదుల జారీ, జిల్లా కార్యాలయంతో అనుసంధానం వంటి సంస్కరణలు అవసరమని సూచిస్తున్నారు.

# జాతీయ స్థాయిలో వీణవంక ఫోటోగ్రాఫర్‌కు అవార్డు

- వెడ్డింగ్ ఫోటోగ్రఫీలో సత్తా చాటిన హిమ్మత్‌నగర్‌కు చెందిన లక్కాకుల శ్రీనివాస్



**(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)**వీణవంక మండలానికి చెందిన వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ జాతీయ స్థాయిలో అవార్డు అందుకుని మండలానికి గుర్తింపు తీసుకువచ్చారు. హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన లక్కాకుల శ్రీనివాస్ సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ పోటీలో ప్రతిభ కనబరిచి ఎస్.ఏ.పీ హెచ్ఎం రిబ్బన్ అవార్డుతో పాటు రూ.1,000 నగదు బహుమతి అందుకున్నారు.
హైదరాబాద్‌లో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ వ్యవస్థాపకుడు ఎం.సి. శేఖర్ చేతుల మీదుగా శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు.
గత 16 సంవత్సరాలుగా వెడ్డింగ్ ఫోటోగ్రఫీ రంగంలో కొనసాగుతున్న శ్రీనివాస్, తన ప్రతిభతో వీణవంక మండలానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. మండల అధ్యక్షుడు సంగెం మోహన్తో పాటు పలువురు ప్రముఖులు శ్రీనివాస్‌ను అభినందించారు.
హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన వ్యక్తి జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి అవార్డు అందించిన నిర్వాహకులకు, తన కుటుంబ సభ్యులకు, సహకరించిన మిత్రులకు, పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సహకార సంఘాల బలోపేతానికి చర్యలు



**సంగెం,జోర్దార్ ప్రతినిధి:**సంగెం మండలంలో సహకార సంఘాలు, మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేసే దిశగా శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. రామచంద్రపురం గ్రామంలో ఎఫ్ఎస్‌సీఎస్ కాపులకనపర్తి సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్‌ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా సభ్యుల ఆర్థిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. మహిళలకు ఉపాధి, అదనపు ఆదాయ అవకాశాలు కల్పించేందుకు పాల ఉత్పత్తి, పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులు, సొసైటీ సభ్యులు నూతన గోడౌన్‌ను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరుచుకోవాలని సూచించారు. అనంతరం తీగరాజుపల్లి గ్రామంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గ్రాంట్ ద్వారా రూ.30 లక్షలతో నిర్మించనున్న ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోడౌన్‌కు ఎమ్మెల్యే, కలెక్టర్ శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలోనీరజ, విజయ్ భాస్కర్, తహసీల్దార్ రాజకుమార్, రమేష్, అధికారులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, సొసైటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# క్రికెట్‌లో కమాన్‌పూర్ విద్యార్థిని సత్తా!

- ఎస్‌జీఎఫ్ అండర్--17 పోటీల్లో మెరుపు ప్రతిభ
- రాష్ట్రస్థాయి జట్టుకు శ్రీ నిత్య ఎంపిక
- జాతీయస్థాయి లక్ష్యంగా ముందుకు.. ఉపాధ్యాయుల అభినందనలు



**రామగిరి జోర్దార్ ప్రతినిధి :**గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడా రంగంలోనూ తమ ప్రతిభను చాటుకుంటున్నారు. తాజాగా కమాన్‌పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని శ్రీ నిత్య క్రికెట్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకే కాకుండా కమాన్‌పూర్ మండలానికి గుర్తింపు తీసుకొచ్చింది.
సిరిసిల్లలో జరుగుతున్న ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) అండర్--17 బాలికల క్రికెట్ పోటీల్లో శ్రీ నిత్య తన ప్రతిభను ప్రదర్శించింది.పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడంతో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైంది. చిన్న వయసులోనే క్రీడపై ఆసక్తి పెంచుకుని, సాధనతో ముందుకు సాగుతున్న నిత్యకు ఈ ఎంపిక కీలక మైలురాయిగా నిలిచింది.శ్రీ నిత్య మట్ట రమేష్--సువర్ణ దంపతుల కుమార్తె. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు చేరుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, పాఠశాల వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారిణులు రాష్ట్రస్థాయికి ఎదగడానికి పాఠశాల స్థాయిలో అందుతున్న ప్రోత్సాహం, శిక్షణ ఎంత గానో దోహదపడుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

**ఉపాధ్యాయుల అభినందనలు**

రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీ నిత్య ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్‌కుమార్ ఆమెను అభినందించారు.
రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.
విద్యార్థినికి క్రికెట్‌లో శిక్షణనిస్తూ ఆమె ప్రతిభను వెలికితీసే ందుకు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ బండి రేణుకను కూడా అభినందించారు. క్రీడాకారుల ప్రతిభను గుర్తించి సరైన దిశలో ప్రోత్సహిస్తే వారు ఉన్నతస్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.
శ్రీ నిత్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత కఠిన సాధనతో ముందుకు సాగి రాష్ట్ర, జాతీయస్థాయిలో కమాన్‌పూర్ పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# వసతులు కల్పించాలని విద్యార్థుల ధర్నా

కంటోన్మెంట్ తమకు సరైన వసతులు కల్పించాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ సికింద్రాబాద్ పీజీ కళాశాల జ్ఞాన గంగోత్రి బాయ్స్ హాస్టల్ పీజీ సెకండియర్ విద్యార్థులు శనివారం కళాశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు. సమాచారం అందుకున్న బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, సీఐ సైదులు, పోలీసులు కళాశాలకు చేరుకుని ప్రిన్సిపాల్‌తో మాట్లాడగా సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు.
అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని డైనింగ్ హాల్‌లో విద్యార్థులు నిలబడి తింటున్నారని 250 మంది విద్యార్థులకు కేవలం ఆరు మూత్రశాలలు, మరుగొదొడ్లు ఉన్నాయని దుర్వాసన వెదజల్లుతున్నాయన్నారు.

కళాశాల ఆవరణలో పాములు, విషపురుగులు తిరుగుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.
విద్యార్థుల సంఖ్యను పెంచారని కానీ వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నార న్నారు.

RNI NO.TGTEL/25/A5224

# క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ నిబంధనలు పాటించాలి




**వరంగల్,జోర్దార్ ప్రతినిధి:** క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ నిబంధనలను ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ కేంద్రాలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్న సంస్థలకు నోటీసులు జారీ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం కలెక్టర్ అధ్యక్షతన తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజా రెడ్డి రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, నిబంధనల అమలుపై నివేదిక సమర్పించారు. నిబంధనలు పాటిస్తున్న సంస్థలకు అనుమతులు మంజూరు చేయగా, ఫైర్ సేఫ్టీ తదితర లోపాలను సరిచేసుకు నేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది, రిజిస్ట్రేషన్, వైద్య సేవలు, ఫీజుల వివరాలను రోగులకు కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రికార్డులు, ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, డీసీపీ కవిత, డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజా రెడ్డి, డాక్టర్ వెంకట స్వామి, డాక్టర్ రాజమౌళి, ఫైర్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ కళాశాలలో లైంగిక వేధింపుల కలకలం
## సహాయ ఆచార్యుడిపై తీవ్ర ఆరోపణలు

- కలెక్టర్‌కు విద్యార్థినులు, మహిళా సిబ్బంది
- ఫిర్యాదు -- స్వతంత్ర విచారణకు డిమాండ్

**వరంగల్ జోర్దార్ ప్రతినిధి:**

**1. ఏం జరిగింది?**

వరంగల్‌లోని సీకేఎం ప్రభుత్వ కళలు, విజ్ఞాన శాస్త్ర కళాశాలలో సహాయ ఆచార్యుడు, జాతీయ విద్యార్థి దళం అధికారి కెప్టెన్ డాక్టర్ సతీష్ కుమార్ పూజారిపై విద్యార్థులు, మహిళా సిబ్బంది లైంగిక వేధింపులు, బెదిరింపుల ఆరోపణలతో జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఆయన భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి విధి నిర్వహణపై వచ్చినట్లు సమాచారం.



**2. ఫిర్యాదులోని కీలక ఆరోపణలు**

- ఫిర్యాదు -- స్వతంత్ర విచారణకు డిమాండ్

**మహిళా విద్యార్థినులకు వ్యక్తిగత దృశ్య సంభాషణలు చేస్తూ, కళాశాల బయట కలవాలని ఒత్తిడి చేశారని ఆరోపణ.**

- ఫిర్యాదు -- స్వతంత్ర విచారణకు డిమాండ్

**మంచి మార్కుల కోసం తనతో ఒంటరిగా సమయం గడపాలని డిమాండ్ చేశారని ఆరోపణ.**

- ఫిర్యాదు -- స్వతంత్ర విచారణకు డిమాండ్
- ఫిర్యాదు -- స్వతంత్ర విచారణకు డిమాండ్

**నిరాకరించిన విద్యార్థిని ధ్రువపత్రాలు, ఫీజు తిరిగి చెల్లింపును నిలిపివేస్తామని బెదిరించినట్లు ఆరోపణ.**

- ఫిర్యాదు -- స్వతంత్ర విచారణకు డిమాండ్

**మార్కులు, ధ్రువపత్రాలు అడ్డుకుంటామని బెదిరించినట్లు ఆరోపణ.**

- ఫిర్యాదు -- స్వతంత్ర విచారణకు డిమాండ్

**ప్రశ్నించిన పురుష విద్యార్థులను మాదకద్రవ్యాల కేసుల్లో ఇరికిస్తామని భయపెట్టినట్లు ఆరోపణ.**

- ఫిర్యాదు -- స్వతంత్ర విచారణకు డిమాండ్

**మహిళా సిబ్బందిపై కూడా వేధింపులకు పాల్పడుతూ, తరగతుల నిర్వహణపై ప్రశ్నిస్తే దుర్భాషలాడినట్లు ఆరోపణ.**

**3. అధికార దుర్వినియోగం ఆరోపణలు**

ఫిర్యాదుదారుల ప్రకారం, విద్యా సమన్వయకర్త, పరీక్షల విభాగం బాధ్యతలు చేపట్టి తన ప్రభావాన్ని పెంచుకున్నారని ఆరోపించారు. అతిథి అధ్యాపకుల నియామకం, తొలగింపుల్లో ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు.

గతంలోనూ విచారణలు ఎదుర్కొని రాజకీయ పలుకుబడితో తప్పించుకున్నారనే ఆరోపణ కూడా ఫిర్యాదులో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశానికి అధికారిక ధ్రువీకరణ అవసరం.

**4. యాజమాన్య వైఫల్యంపై విమర్శలు**

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కళాశాల ప్రధానాచార్యుడు సదరు ఆచార్యుడికి మద్దతుగా నిలిచారని, దీంతో ఉప ప్రధానాచార్యుడు తన పదవికి రాజీనామా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.
కళాశాలలోని అంతర్గత ఫిర్యాదుల కమిటీ పనితీరుపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
అంతర్గత విచారణకు బదులుగా బయటి అధికారులతో స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

**5. డిమాండ్లు ఏమిటి?**

- **విచారణ పూర్తయ్యే వరకు మహిళా విద్యార్థులు, సిబ్బందితో ప్రత్యక్ష సంబంధం ఉన్న అన్ని విధుల నుంచి సదరు ఆచార్యుడిని తప్పించాలి.**
- **అంతర్గత ఫిర్యాదుల కమిటీ పనితీరును సమీక్షించాలి.**
- **ఫిర్యాదుదారుల వాంగ్మూలాలను గోప్యంగా నమోదు చేయాలి.**
- **ఆరోపణలు రుజువైతే కఠినమైన చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.**

**వ్యవస్థల లోపం విద్యార్థులకు శాపం**

ఇంతమంది విద్యార్థులు, సిబ్బంది సామూహికంగా జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాల్సి రావడం వ్యవస్థ వైఫల్యాన్ని ఎత్తిచూపుతోందని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు. కళాశాలలో భయానక వాతావరణం నెలకొందన్న ఆరోపణలు నిజమైతే, విద్యార్థుల భద్రతా వ్యవస్థ ఎక్కడ విఫలమైందన్న ప్రశ్న తలెత్తుతోంది.
ఫిర్యాదుదారుల గోప్యత, భద్రతను కాపాడుతూ జిల్లా యంత్రాంగం సత్వరమే పారదర్శకంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిర్ధారణ కాకముందే ఎవరినీ దోషిగా తేల్చకుండా, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలను వెల్లడించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

# గద్వాల రూరల్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ




**గద్వాల,(జోర్దార్ ప్రతినిధి):** జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గద్వాల రూరల్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, జనరల్ డైరీ, బీట్ బుక్స్, సీసీటీఎన్ఎస్, టెక్ టీమ్ పనితీరును పరిశీలించారు. పెండింగ్ ఆన్‌లైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నేరాల నియంత్రణకు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్-112కు సమాచారం అందిన వెంటనే స్పందించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని, ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఎస్పీ ఆదేశించారు.
స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎస్సై సిహెచ్. శ్రీకాంత్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ ఎయిర్‌పోర్ట్ ప్రత్యామ్నాయ రోడ్లపై సమీక్ష




**వరంగల్,జోర్దార్ ప్రతినిధి:** వరంగల్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి పనుల నేపథ్యంలో ఏర్పాటు చేయాల్సిన ప్రత్యామ్నాయ రోడ్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చేపడుతున్న పనులకు అనుగుణంగా రోడ్ల ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.
సమావేశంలో అదనపు కలెక్టర్ ఎల్. కిషోర్ కుమార్, ఆర్డీవో సుమ, ఆర్అండ్‌బీ ఎస్ఈ సురేష్, ఇరిగేషన్ ఎస్ఈ రామ్ ప్రసాద్, ఈఈలు రాజేందర్, కిరణ్ కుమార్, డీఈ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో అంగన్వాడి టీచర్లకు ఆశా కార్యకర్తలకు ఘన సత్కారం




**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 23 వ వార్డులో అంగన్వాడీ కేంద్రంలో పనిచేసే వారిని వారి సేవలను గుర్తించి అంగన్వాడీ టీచర్ కోటోజు జ్యోతి రాణి, ఆశ వర్కర్ స్వప్న, అంగన్వాడి ఆయా అన్నపూర్ణ, లను శనివారం బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు ఘనంగా సత్కరించారు
ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో పిల్లలకు అందుతున్న సేవల తీరును పరిశీలించి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు అంగన్వాడీ సిబ్బంది పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం ప్రాథమిక విద్య ఆరోగ్య సంరక్షణ సేవల తీరును పరిశీలించి ఆయన అభినందించారు. సమాజంలో బలహీనవర్గాలు చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడి కేంద్రాలు వేదికగా మారుతున్న తీరు అభినందనీయం అన్నారు.
ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ 10వ వార్డు కౌన్సిలర్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కొలుగూరి సుమలత ,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, నరాల రాజశేఖర్, అంకటి వాసు, బొడిగ రాధ, రాజేష్ కన్నా, వీరయ్య, రామచంద్రం, విజయ్, కృష్ణ, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి బినామీ వ్యాపారాలపై బీఆర్ఎస్ లేఖ

మెడికోవర్ ఆసుపత్రిలో సీఎం రేవంత్ బినామీల వాటా, అల్లుడు సత్యా గోలుగూరి మాక్స్ బియన్ ఫార్మా, ఎనుముల నిమిషా రెడ్డి మైండ్ వాల్ట్ నిర్మాణ సంస్థతో చేపడుతున్న కార్పొరేట్ స్కూల్స్ , ఇటీవలే మేడికోవర్ ఆసుపత్రిని అమ్మి దక్కించుకున్న రూ. 13,200 కోట్లపై విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అన్ని ఆధారాలను జతపరిచి అన్ని పార్టీల జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులకు , విచారణ సంస్థలకు బీఆర్ఎస్ లేఖ పంపించింది.
రేవంత్ రెడ్డి రూ.వేల కోట్ల బినామీ వ్యాపారాల పూర్తి వివరాలు విచారణ జరిపించాలని లేఖలో కోరింది. రేవంత్ రెడ్డి కూతురు నైమిష రెడ్డి బినామీ వ్యాపారాలపై విచారణ జరిపించాలని ఈడీ, రాష్ట్రపతి, లోక్ భవన్, ప్రధాని మోడీతో పాటు పలు విచారణ సంస్థలకు పూర్తి మెటీరియల్ సహా లేఖ రాసింది



# చలో వరంగల్ సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ



**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరాం 20వ వర్ధంతిని పురస్కరించుకొని త్వరలో నిర్వహించనున్న చలో వరంగల్ బహుజన రాజ్యాధికార సమరభేరి బహిరంగ సభ గోడ పోస్టర్‌ను శనివారం హుజురాబాద్‌లో ఆవిష్కరించారు. నియోజకవర్గ అధ్యక్షుడు గిన్నారపు మహేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ పల్లె ప్రశాంత్ గౌడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులను చైతన్యపరిచి రాజ్యాధికారం సాధించడమే కాన్షీరాం లక్ష్యమన్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బహుజనుల హక్కులు, ఆత్మగౌరవం కోసం నిరంతరం పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరంగల్‌లో జరిగే సమరభేరి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మంద సమ్మయ్య, అంబాల ప్రభాకర్, వేల్పుల మల్లేష్, కండె తిరుపతి, రామ రాజేశ్వర్, రామ్ శ్రీనివాస్, ఎదునూరి రమేష్, అచ్యుత్, తునికి భాస్కర్, శ్రీకాంత్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో తెలంగాణ రక్షణ సేన విస్తృత సమావేశం



**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిది:** తెలంగాణ రక్షణ సేన హుజురాబాద్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నియోజకవర్గ ఇన్‌చార్జి సంతోష్ కుమార్ యాదవ్ అధ్యక్షతన పట్టణంలోని రెడ్డి కాలనీలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, నాయకులు--కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై స్పందించడం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతామని సంతోష్ కుమార్ యాదవ్ తెలిపారు. సమావేశంలో బుర్ర నటరాజ్, కోరపల్లి సురేష్, వేముల మాధవి, రొంటల రాజ్‌కుమార్, బింగి కార్తీక్, జంపాల రితేష్, కోర్నే ధర్మారెడ్డి, బండ అశోక్, జి.కిరణ్, అంబాలా హరీష్, నీలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం


# కరీంనగర్ పౌర సరఫరాల శాఖలో విచ్చలవిడి అవినీతి!

- సార్టెక్స్ లేకున్నా సరే.. లంచాలు ఇస్తే చాలు
- కరీంనగర్ సివిల్ సప్లై అధికారి లీలలు!




**కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా పౌర సరఫరాల శాఖలో అవినీతి తారస్థాయికి చేరింది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ, రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కొందరి అధికారులు అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు తీవ్రతరం అవుతున్నాయి. ముఖ్యంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వ్యవహారశైలిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన కోట్ల రూపాయల బకాయిలను పట్టించుకోకుండా, అందిన ముడుపులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే గుసగుసలు శాఖలోనే బలంగా వినిపిస్తున్నాయి.

**కోట్ల బకాయిలపై కరుణ.. దేనికోసం?**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైస్ మిల్లర్లు పౌర సరఫరాల శాఖకు చెల్లించాల్సిన బకాయిలు కోట్లలో ఉన్నాయి. కానీ, నిబంధనలను కటినంగా అమలు చేయాల్సిన డీసీఎస్ఓ మాత్రం ఆ మిల్లర్లపై విపరీతమైన 'కరుణ' చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి రికవరీ చర్యలు చేపట్టక పోవడంతో ప్రభుత్వ ధనం బూడిదలో పోసిన పన్నీరులా మారుతోంది. బకాయిలు చెల్లించని వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, వారికి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించడం వెనుక పెద్ద ఎత్తున ఆర్థిక లావాదేవీలు నడుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**సార్టెక్స్ లేకున్నా.. లంచం ఇస్తే చాలు!**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం మిల్లింగ్ విషయంలో క్వాలిటీ చాలా ముఖ్యం. బియ్యం నాణ్యతగా ఉండేందుకు 'సార్టెక్స్' యంత్రాలు తప్పనిసరి. అయితే, కరీంనగర్ జిల్లాలోని పలు రైస్ మిల్లులలో అసలు సార్టెక్స్ యంత్రాలే లేకపోయినా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని సమాచారం. మిల్లుల వద్ద సార్టెక్స్ లేకపోయినా పర్వాలేదు.. తమకు ముట్టజెప్పాల్సిన 'మామూళ్లు' సరిగ్గా ఇస్తే చాలనే ధోరణిలో డీసీఎస్ఓ వ్యవహరిస్తున్నట్లు విమర్శలున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నాణ్యత లేని బియ్యాన్ని పీడీఎస్ కిందకు మళ్లించడానికి సహకరిస్తున్నారనే ఆరోపణలు శాఖలో కలకలం రేపుతున్నాయి.

**పట్టించుకోని పైస్థాయి అధికారులు?**

నిత్యం రైతుల సంక్షేమం, పారదర్శక పంపిణీ గురించి మాట్లాడే ప్రభుత్వ మాటలకు, కరీంనగర్ సివిల్ సప్లై శాఖలో జరుగుతున్న తంతునకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. కింది స్థాయి సిబ్బంది నుంచి డీసీఎస్ఓ స్థాయి అధికారి వరకు ప్రతి పనికి రేట్లు ఫిక్స్ చేశారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ఎన్డీఏ లేదా విజిలెన్స్ అధికారులు స్పందించి కరీంనగర్ పౌర సరఫరాల శాఖపై సమగ్ర విచారణ జరిపితేనే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని, కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం రక్షించబడుతుందని , ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# రామచంద్రపురంలో 250 మెట్రిక్ టన్నుల గోడౌన్ ప్రారంభం

- తీగరాజుపల్లిలో రూ.30 లక్షలతో ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి శంకుస్థాపన
- సహకార సంఘాల సేవలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**(సంగెం జోర్దార్ ప్రతినిధి)** సంగెం మండలంలో సహకార సంఘాలు, మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు.

ఇందులో భాగంగా రామచంద్రపురం గ్రామంలో ఎఫ్ఎస్‌సీఎస్ కాపులకనపర్తి సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్‌ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సొసైటీ పాలక మండలి సభ్యులు చక్కగా పనిచేస్తున్నారని అభినందించారు. సొసైటీ ద్వారా సభ్యులకు అందుబాటులో ఉన్న వివిధ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సహకార సంఘాల ద్వారా సభ్యుల ఆర్థిక అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని కోరారు. మహిళలకు ఉపాధి, అదనపు ఆదాయ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో పాల ఉత్పత్తి, పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు, సొసైటీ సభ్యులు ఈ సదుపాయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లాలో సహకార రంగం అభివృద్ధికి, వివిధ కార్యక్రమాల అమలుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అందిస్తున్న సహకారం, ప్రోత్సాహాన్ని ఎమ్మెల్యే అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు, సభ్యులకు అందుతున్న సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నూతనంగా నిర్మించిన గోడౌన్‌ను రైతులు, సొసైటీ సభ్యులు సద్వినియోగం చేసుకుని తమ వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరుచుకోవాలని సూచించారు. సహకార సంఘాల బలోపేతానికి పాలక మండలి సభ్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.

అనంతరం సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామంలో సెర్ప్, డీఆర్డీఏ, మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వీబీ–జి రామ్ జీ గ్రాంట్ ద్వారా రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శంకుస్థాపన చేశారు.

కార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ , సంగెం తహసిల్దార్ రాజకుమార్, మండల అభివృద్ధి అధికారి రమేష్, సెర్ప్, డీఆర్డీఏ అధికారులు, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, సొసైటీ పాలక మండలి సభ్యులు, సిబ్బంది, రైతులు, సొసైటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జోర్దార్ ఎఫెక్ట్..

## జూనియర్ అసిస్టెంట్ డిప్యూటేషన్ రద్దు!

- నిబంధనల ఉల్లంఘనపై జిల్లా యంత్రాంగం స్పందన
- చర్యతో వ్యవసాయశాఖ ఉద్యోగుల్లో హర్షం..

జోర్దార్ దినపత్రిక కు రైతుల కృతజ్ఞతలు




**(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)** జోర్దార్ తెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా యంత్రాంగం స్పందించింది. కరీంనగర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ డిప్యూటేషన్‌పై కొనసాగుతున్న వ్యవహారంపై అధికారులు చర్యలు చేపట్టారు. సంబంధిత జూనియర్ అసిస్టెంట్ డిప్యూటేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

డిప్యూటేషన్ వ్యవహారంపై గతంలోనే పలు ఆరోపణలు, అభ్యంతరాలు వ్యక్తమైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలనే అంశంపై జోర్దార్ ప్రచురించిన కథనం అధికారుల దృష్టికి వెళ్లింది. గతంలో జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేసిన భాగ్యలక్ష్మి మూడు నెలల కాలానికి మాత్రమే డిప్యూటేషన్‌కు సంబంధించి ఫైల్‌లో నోట్ చేసినట్లు సమాచారం. అనంతరం కూడా డిప్యూటేషన్ కొనసాగించేందుకు ప్రయత్నాలు జరిగినప్పటికీ, తాజాగా జిల్లా యంత్రాంగం స్పందించి దానిని రద్దు చేసింది.

డిప్యూటేషన్ రద్దు కావడంతో వ్యవసాయశాఖకు చెందిన జిల్లా, డివిజన్ స్థాయి కార్యాలయాల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిసింది. రైతుల సమస్యలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నిబంధనల అమలు వంటి అంశాలను వెలుగులోకి తీసుకురావడంలో జోర్దార్ పాత్రను పలువురు రైతులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# పార్లమెంటరీ రక్షణ కమిటీలో

## ఎంపీ దామోదర్ రావు..!



బీఆర్ఎస్ ఎంపీ దీనకొండ దామోదర్ రావు కు మరో గౌరవం లభించింది. రాజ్యసభ సభ్యుడైన ఆయన తాజాగా పార్లమెంటరీ రక్షణ శాఖ స్థాయి సంఘం 2026–27 కమిటీలో చోటు దక్కించుకున్నారు.

పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆయనతో పాటు ఆంధ్ర ప్రదేశ్ నుంచి కేశినేని శ్రీనాథ్ ఈ కమిటీకి ఎంపికయ్యారు. లోకసభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, హీరో కమల్ హాసన్ కూడా ఇందులో సభ్యులుగా ఉన్నారు.

రాధా మోహన్ సింగ్ చైర్మన్‌గా వ్యవహరించనున్న ఈ కమిటీలో రాజ్య సభ నుంచి పది మంది ఎంపీలు, లోక్ సభ నుంచి 21 మంది ఎంపీలకు చోటు లభించింది.

పార్లమెంట్‌లో పలు స్థాయి సంఘాలకు 2026–27 వార్షిక కాలానికి సభ్యులను ప్రకటించింది. రక్షణ కమిటీలో బీఆర్ఎస్ ఎంపీ డి.దామోదర్ రావు సభ్యుడిగా ఎంపికయ్యారు. ఆయనతో సహా రాజ్య సభ నుంచి 10 మంది ఈ కమిటీకి ఎంపికయ్యారు. రాధా మోహన్ సింగ్ చైర్మన్‌గా వ్యవహరించనున్న ఈ కమిటీలో లోక్ సభ నుంచి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతో పాటు 20 మందికి చోటు దక్కింది.

వాణిజ్యం, విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడలు.. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, హోమ్ వ్యవహారాలు, పరిశ్రమలు.. వ్యక్తిగత, ప్రజా విజ్ఞప్తులు.. శాస్త్ర సాంకేతిక, పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పులు..రవాణా, పర్యాటకం.. వ్యవసాయం, పశుసంపద, ఆహార పరిశ్రమ.. రసాయనాలు, ఎరువులు.. బొగ్గు, గనులు, ఉక్కు.. సమాచార, సాంకేతికత, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ.. ఇంధనం, విదేశీ వ్యవహారాలు, ఆర్థికం, గృహ నిర్మాణం, కార్మికులు, వస్త్ర పరిశ్రమ, నైపుణ్య అభివృద్ధి, పెట్రోలియం, సహజ వాయువు, రైల్వే, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్, సామాజిక న్యాయం, సాధికారిత, నీటి వనరులు.. వంటి 24 కమిటీలకు సభ్యులను ఎంపిక చేసింది పార్లమెంట్. ఆయా కమిటీ సభ్యులు తమ విభాగానికి సంబంధించిన నివేదికను లోక్ సభ, రాజ్య సభకు సమర్పించాల్సి ఉంటుంది.

ఈ ఏడాది సెప్టెంబర్ 26వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఈ మేరకు శనివారం పార్లమెంట్ ఒక ప్రకటన విడుదల చేసింది

## గుండె సమస్య ఉంటే ఈ అసాధారణ శబ్దమే ముందుగా వైద్యులకు వినిపిస్తుంది

# ఏం చేయాలంటే..



గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నా ప్రతి ఒక్కరికీ వెంటనే ఛాతినొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపించాల్సిన అవసరం లేదు. కొన్నిసార్లు సాధారణ ఆరోగ్య పరీక్షలో వైద్యుడు స్టెతస్కోప్‌తో గుండెను పరిశీలిస్తున్నప్పుడు వినిపించే ఒక అసాధారణ శబ్దమే గుండెకు సంబంధించిన సమస్యకు తొలి సంకేతంగా ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు. గుండె కొట్టుకునే ప్రతిసారీ రక్తం గుండె గదుల గుండా ప్రవహిస్తుంది, గుండె కవాటాలు తెరుచుకుని మూసుకుంటాయి. సాధారణంగా ఈ ప్రక్రియ ఒక క్రమబద్ధమైన శబ్దాన్ని కలిగిస్తుంది.

అయితే రక్తప్రవాహం సజావుగా కాకుండా కొంత అస్తవ్యస్తంగా మారినప్పుడు సాధారణ గుండె చప్పుళ్లకు అదనంగా ఒక ప్రత్యేకమైన శబ్దం వినిపిస్తుంది. దీనినే గుండె మర్మర్‌గా పిలుస్తారు.

**శబ్దం వినిపిస్తే ఏమవుతుంది..**

గుండె మర్మర్ వినిపించినంత మాత్రాన గుండెకు తీవ్రమైన సమస్య ఉందని అర్థం కాదు. కొన్ని మర్మర్లు పూర్తిగా ప్రమాదరహితంగా ఉంటాయి, ఎలాంటి సమస్యలకు దారితీయవని నిపుణులు చెబుతున్నారు. అయితే మరికొన్ని గుండె కవాటం సన్నబడడం లేదా సరిగ్గా మూసుకోకపోవడం, గుండె నిర్మాణంలో లోపాలు, రక్తప్రవాహంలో అసాధారణ మార్పులు, పుట్టుకతోనే ఉన్న కొన్ని గుండె సమస్యలకు సంబంధించినవిగా ఉండే అవకాశం ఉంది. అందువల్ల మర్మర్ అనేది స్వయంగా ఒక వ్యాధి నిర్ధారణ కాదు. గుండెను మరింతగా పరిశీలించాల్సిన అవసరం ఉందని సూచించే ఒక సంకేతంగా దీనిని చూడాలి. ముఖ్యంగా గతంలో గుండె సమస్యలు ఉన్నవారు లేదా కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు ఇలాంటి అసాధారణ శబ్దాన్ని నిర్లక్ష్యం చేయకూడదు.

**ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త..**

గుండె కవాటం సరిగ్గా పనిచేయకపోయినా లేదా రక్తప్రవాహంలో స్వల్ప మార్పులు ఉన్నా, గుండె కొంతకాలం అదనపు శ్రమతో తన పనిని కొనసాగిస్తుంది. అందువల్ల సమస్య ఉన్నప్పటికీ కొందరికి సంవత్సరాల పాటు ఎలాంటి లక్షణాలు కనిపించవు. సమస్య క్రమంగా పెరిగినప్పుడు సాధారణం కంటే ఎక్కువగా అలసటగా అనిపించడం, గతంలో ఇబ్బంది కలిగించని పనులు చేసినా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, తల తిరగడం, గుండె వేగంగా లేదా అస్తవ్యస్తంగా కొట్టుకున్నట్లు అనిపించడం, చీలమండలు లేదా కాళ్లలో వాపు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

లక్షణాలు బయటపడే సమయానికి గుండెకు సంబంధించిన సమస్య కొంతకాలంగా ఉండి ఉండే అవకాశం ఉంది. అందుకే లక్షణాలు వచ్చే వరకు వేచి ఉండకుండా సాధారణ ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదు.

**పరీక్షలతో నిర్ధారణ..**

వైద్యుడు కొత్తగా లేదా అసాధారణమైన గుండె శబ్దాన్ని గుర్తించినప్పుడు, ముఖ్యంగా దానికి తోడు ఏవైనా లక్షణాలు ఉన్నా లేదా కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నా, తదుపరి పరీక్షలు అవసరం అవుతాయి.

పరిస్థితిని బట్టి ఎకోకార్డియోగ్రామ్ ద్వారా గుండెను అల్ట్రాసౌండ్‌తో పరిశీలించే అవకాశం ఉంది.

అలాగే గుండె విద్యుత్ కార్యకలాపాలను తెలుసుకోవడా నికి ఈసీజీ చేస్తారు.

అవసరమైతే మరికొన్ని గుండె సంబంధిత పరీక్షలను కూడా వైద్యుడు సూచిస్తారు. అనారోగ్యంగా అనిపించకపోయినా గుండెలో సమస్య ఉండే అవకాశం ఉన్నందున సాధారణ శారీరక పరీక్షలు ఇప్పటికీ ముఖ్యమే.

గుండె నుంచి వినిపించే అసాధారణ శబ్దాన్ని తగిన పరీక్షలతో వైద్యుడు పరిశీలించడం ద్వారా కొన్ని సమస్యలను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు

# బినామీలతో రేవంత్ ఫ్యామిలీ

## రూ. 50 వేల కోట్ల కుంభకోణం..!

ముఖ్యమంత్రి రేవంత్ కుటుంబం బినామీల పేరుతో భారీగా కుంభకోణాలకు పాల్పడినట్టు ఆరోపణలు వస్తున్నాయి. మెడికవర్ ఆసుపత్రులు.. మాక్స్ బీఎన్ ఫార్మా.. తాజాగా కూతురు నైమిషా రెడ్డి పేరిట ఇంటర్నేషనల్ స్కూల్ కూడా ఈ స్కాంలో భాగమనే వార్తలు వినిపిస్తున్నాయి. రేవంత్ కుటుంబం అక్రమాలను తవ్వేకొద్దీ విస్తుపోయే నిజాలు బయటపడుతున్నాయి. దుంప శిరీష పేరుతో రూ. కోట్ల బినామీ ఆస్తులు, కూతురు, అల్లుడు, సోదరులు, భార్య పేరిట వ్యాపారాలు, బినామీల పేరిట రూ. కోట్లల్లో స్కాంలు అందుకు ఉదాహరణగా చెప్పొచ్చు.

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబంకుంభకోణాల చిట్టా ఒక్కటొక్కటిగా బయటపడుతోంది. బినామీల పేరుతో ఆస్తులు, వ్యాపారాలు వెలుగులోకి వస్తున్నాయి. మెడికవర్ ఆసుపత్రిలో దుంప శిరీష పేరిట బినామీ పెట్టుబడులు.. రూ. 13,200 కోట్లకు అమ్మకం, మాక్స్ బీఎన్ ఫార్మా కంపెనీల ప్రధాన డైరెక్టర్లుగా రేవంత్ అల్లుడు సత్యనారాయణ, దుంప శిరీష ఉండడం..

సహృదయ మాతృ సంస్థ ద్వారా మెడికవర్ నిర్మాణం..

రెండేళ్లలో 689 శాతం పెరిగిన సంస్థ ఆదాయం ఇందుకు మచ్చుతునక.

అంతేకాదు రెండేళ్లలోనే మెడికవర్ ఆసుపత్రులు రూ. 13,200 కోట్లకు అమ్ముడుపోవడం కూడా రేవంత్ కుటుంబం కుంభకోణంలో భాగమేననే ఆరోపణలు వస్తున్నాయి.

2024లో హ్యుండా య్ వాళ్లను కలిసిన రేవంత్.. తన భార్య గీత పేరుతో ఆ తర్వాత గీతా ఆటోమోటివ్స్ 5 షోరూమ్‌లు ప్రారంభించారు.

తాజాగా రేవంత్ కూతురు నైమిష రెడ్డి కొంపల్లిలో ఇంటర్నేషనల్ స్కూళ్ల నిర్మాణానికి ఇప్పటికే అన్ని అనుమతులు జారీ అయ్యాయి.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY
తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
ఆదివారం,
అక్టోబర్ 04 2026



# సీఎం రేవంత్‌రెడ్డి జర దేఖో... ఇంటర్ బోర్డులో కోట్ల నిధుల దుర్వినియోగమా?

- బోర్డు అనుమతులు లేకుండానే కీలక నిర్ణయాలు?
- విజిలెన్స్ ఫిర్యాదులో సంచలన ఆరోపణలు..

ఇంటర్ విద్యా వ్యవస్థపై నీలినీడలు






**హైదరాబాద్, జోర్దార్ విద్యా ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా బోర్డు రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలక సంస్థ. అయితే 2026 జనవరి 6న కేంద్ర విజిలెన్స్ కమిషన్, న్యూఢిల్లీకి అందిన ఫిర్యాదులో బోర్డు పనితీరుపై తీవ్ర ఆరోపణలు, పలు సందేహాలు వ్యక్తమయ్యాయి. బోర్డు నిధులను నిబంధనలకు విరుద్ధంగా, బోర్డు అనుమతి లేకుండా కోట్ల రూపాయలు ఖర్చు చేశారనే విద్యాశాఖ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

**కోట్ల డిపాజిట్ల తరలింపు.. నిబంధనల ఉల్లంఘన?**

ఫిర్యాదులో అత్యంత కీలకంగా నిధుల తరలింపు అంశాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వ అనుమతితో ఉన్న బ్యాంకుల్లో బోర్డుకు చెందిన కోట్లాది రూపాయల స్థిర డిపాజిట్లను ప్రైవేటు బ్యాంకుకు తరలించారని ఆరోపించారు.ప్రభుత్వం అనుమతించిన బ్యాంకుల్లోనే నిధులు కొనసాగించాల్సి ఉండగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రెండు కొత్త ఖాతాలను ముందస్తు అనుమతి లేకుండా ప్రారంభించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిమిత సంఖ్యలోనే ఖాతాలు ఉండాల్సి ఉండగా, కొత్త ఖాతాలు ఎలా తెరిచారన్నది ప్రశ్నగా మారింది.అధిక వడ్డీ అందించే ప్రభుత్వ అనుమతిగల బ్యాంకులో నిధులు కొనసాగుతున్న సమయంలో వాటిని ప్రైవేటు బ్యాంకుకు తరలించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఫిర్యాదుదారు ప్రశ్నించారు. సంబంధిత కార్యాలయ దస్త్రాలను పూర్తిగా పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని కోరారు.

**భద్రతా కెమెరాల పేరుతో కోట్ల వ్యయం?**

దాదాపు ఆరు వేల భద్రతా కెమెరాల కొనుగోలు, మరో ఆరు వేల కెమెరాలను ప్రైవేటు సంస్థ నుంచి అద్దెకు తీసుకోవడంపై కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఫిర్యాదులో ఆరోపించారు.పరిపాలనా, ఆర్థిక వ్యవహారాల స్థాయీ కమిటీ అనుమతి లేకుండా, కార్యాలయ దస్త్రాల్లో ఒప్పందాలను నమోదు చేయకుండా ఈ ప్రక్రియ చేపట్టారని పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణలో పారదర్శకత కోసం భద్రతా కెమెరాలు అవసరమైనప్పటికీ, ఒకేసారి కొనుగోలు చేయడం, అద్దెకు తీసుకోవడం ఎందుకన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొనుగోలు, అద్దె ప్రక్రియల్లో నిబంధనలకు అనుగుణంగా పోటీ టెండర్లు నిర్వహించారా? అనే అంశంపైనా విచారణ అవసరమని ఫిర్యాదుదారు కోరారు.విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజులతో సమకూరిన బోర్డు నిధులను ఇలా ఖర్చు చేయడం సమంజసమా? అన్న ప్రశ్నలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**భవన మరమ్మతులు.. నియంత్రణ కేంద్రం పేరుతో వృథా?**

ఇంటర్మీడియట్ విద్యా బోర్డు కార్యాలయ భవన పునరుద్ధరణ, నియంత్రణ కేంద్రం ఏర్పాటు పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.మొదట భూతలంలో నియంత్రణ గది ఏర్పాటు చేసి, అనంతరం మొదటి అంతస్తుకు మార్చడం వల్ల నిధులు వృథా అయ్యాయని ఆరోపించారు. భవనం పైకప్పుపై రేకుల షెడ్డు ఏర్పాటు, రూ.90 లక్షలతో అగ్నిమాపక పరికరాల ఏర్పాటు కూడా బోర్డు అనుమతి లేకుండానే జరిగాయని పేర్కొన్నారు.కార్యదర్శికి భవన పనులు, మరమ్మతులపై ఉన్న ఆర్థిక అధికారాల పరిమితిని కూడా ఫిర్యాదులో ప్రస్తావిస్తూ, ఆ పరిమితులను మించి పనులు చేపట్టారని ఆరోపించారు.

**విభాగీయ కొనుగోలు కమిటీ ఏర్పాటులోనూ ఆరోపణలు**

విభాగీయ కొనుగోలు కమిటీని బోర్డు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారని, సభ్యులను ఒత్తిడికి గురిచేసి ఆమోదం తీసుకున్నారని ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలు చేశారు.భవనం శిథిలావస్థలో ఉందని నిర్ధారించే పత్రాలను జీహెచ్‌ఎంసీ, జేఎన్‌టీయూ నుంచి తెప్పించుకుని మరమ్మతులకు మార్గం సుగమం చేసుకున్నారని ఆరోపించారు. అయితే పనుల ఆదేశాలు, ఒప్పందాలు, చెల్లింపులకు సంబంధించిన వివరాలు కార్యాలయ దస్త్రాల్లో నమోదు కాలేదని పేర్కొన్నారు.విభాగీయ కొనుగోలు కమిటీని 2024 నవంబరులో ఏర్పాటు చేశామని చెబుతుండగా, సభ్యులకు 2025 ఫిబ్రవరి 13న మాత్రమే ఉత్తర్వులు ఇచ్చారనే వ్యత్యాసాన్ని కూడా ఫిర్యాదుదారు ఎత్తిచూపారు.

**పరస్పర బోధనా తెరల కొనుగోలులో ఏకపక్ష నిర్ణయాలా?**

తరగతి గదుల్లో ఉపయోగించే పరస్పర బోధనా తెరల కొనుగోలు కోసం ముఖ్యమంత్రి రూ.20 కోట్లకు ఆమోదం తెలిపినప్పటికీ, టెండర్ విలువ రూ.33 కోట్లకు పెరిగిందని ఫిర్యాదులో ఆరోపించారు.ఆన్‌లైన్ టెండర్‌లో ఒక్క సంస్థ మాత్రమే దరఖాస్తు చేస్తే మళ్లీ టెండర్ నిర్వహించాల్సిన నిబంధనను పక్కనపెట్టి, ఒక సంస్థకు అనుకూలంగా సాంకేతిక ప్రమాణాలను మార్చారనే ఆరోపణలు చేశారు.అనేక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సరైన తరగతి గదులు, విద్యుత్ సౌకర్యాలు, కాపలాదారులు కూడా లేని పరిస్థితుల్లో ఖరీదైన పరికరాల భద్రత ఎలా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అదేవిధంగా 2025 ఇంటర్మీడియట్ పరీక్షల ప్రశ్నాపత్రాల ముద్రణ వ్యయం పెరగడం, చిన్న పరికరాల కొనుగోలులో విద్యాశాఖ కార్యదర్శి జోక్యంతో రూ.20 కోట్లు ఆదా కావడం వంటి అంశాలపైనా లోతైన విచారణ అవసరమని ఫిర్యాదుదారు కోరారు.

**బోర్డు సమావేశాలు లేకుండానే పాలన?**

ఇటర్మీడియట్ విద్యా బోర్డు చట్టం ప్రకారం ఏడాదికి కనీసం రెండుసార్లు బోర్డు సమావేశం నిర్వహించాల్సి ఉండగా, కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒక్క బోర్డు సమావేశం కూడా నిర్వహించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఏ వ్యయానికైనా సంబంధిత స్థాయీ కమిటీ చైర్మన్ అయిన విద్యాశాఖ కార్యదర్శి ఆమోదం తప్పనిసరి అయినప్పటికీ, ఈ నిబంధనను పాటించలేదని ఆరోపించారు.బోర్డు అనేది సామూహిక నిర్ణయాలు తీసుకునే సంస్థగా ఉన్నప్పుడు, కీలక నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకోవడం బోర్డు వ్యవస్థ స్ఫూర్తికి విరుద్ధమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**బదిలీలు, విధి నిర్వహణ పేరుతోనూ ఆరోపణలు**

కొందరు కళాశాలల ప్రధానాచార్యులు పదేళ్ల నుంచి పదమూడు ఏళ్లుగా విరామ కాలం లేకుండా విధి నిర్వహణ లేదా బదిలీ ప్రాతిపదికన ఇంటర్మీడియట్ బోర్డులో కొనసాగుతున్నారని ఆరోపించారు.ఇది ప్రభుత్వ ఉత్తర్వులు, విదేశీ సేవా నిబంధనలకు విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు.2019లో 26 మంది విద్యార్థుల ఆత్మహత్యల సమయంలో కీలక బాధ్యతల్లో ఉన్న వ్యక్తికి మళ్లీ అవకాశం కల్పించడంపై కూడా విమర్శలు చేసినట్లు తెలుస్తోంది.అర్హత లేని వ్యక్తిని సంయుక్త కార్యదర్శి (విద్యా విభాగం)గా నియమించారని, అవినీతి నిరోధక శాఖ కేసులో సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగికి విధి నిర్వహణకు అవకాశం ఇచ్చారని, కార్యాలయానికి అనుమతించవద్దన్న ఉత్తర్వులు ఉన్నప్పటికీ అనుమతించారని, నకిలీ కార్యాలయ ఉత్తర్వుల సంఖ్యతో ఉత్తర్వులు జారీ చేశారనే ఆరోపణలు కూడా ఫిర్యాదులో ఉన్నాయి.ఈ అంశాలన్నింటిపైనా స్వతంత్ర విచారణ జరపాలని ఫిర్యాదుదారు కోరారు.

**వ్యక్తులకే కాదు.. వ్యవస్థపైనే ప్రశ్నలు**

ఈ ఫిర్యాదు కేవలం వ్యక్తులపై ఆరోపణలకు పరిమితం కాకుండా, ఇంటర్మీడియట్ బోర్డులోని వ్యవస్థాగత లోపాలను కూడా ఎత్తిచూపుతోందని పేర్కొన్నారు.కార్యాలయ దస్త్రాల విధానం అమల్లో ఉన్నప్పటికీ కీలక ఫైళ్లు నమోదు కాకపోవడం, బోర్డు సమావేశాలు నిర్వహించకపోవడం, ఆర్థిక అధికారాలపై తగిన నియంత్రణ లేకపోవడం వంటి అంశాలు పాలనా వ్యవస్థపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి.విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులు, ప్రభుత్వ నిధులు దుర్వినియోగమైతే చివరకు నష్టపోయేది విద్యార్థులేనని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పది కీలక దస్త్రాలపై విచారణకు డిమాండ్**

ఫిర్యాదుదారు పది కీలక కార్యాలయ దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. నియంత్రణ కేంద్రం, భవన మరమ్మతులు, విభాగీయ కొనుగోలు కమిటీ ఏర్పాటు, స్థిర డిపాజిట్లు, జీహెచ్‌ఎంసీ నోటీసు, జేఎన్‌టీయూ లేఖ, అగ్నిమాపక పరికరాలు, చిన్న పరికరాల కొనుగోలు, ముఖ గుర్తింపు ఆధారిత హాజరు, ప్రశ్నాపత్రాల ముద్రణ వ్యయానికి సంబంధించిన దస్త్రాలను పరిశీలించాలని కోరారు.విజిలెన్స్ సంస్థ స్వతంత్రంగా విచారణ జరిపి, ఆరోపణల్లో వాస్తవం తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

## వరంగల్ ఎయిర్‌పోర్టు పనుల్లో ముందడుగు.. బౌండరీ వాల్‌కు టెండర్ ఖరారు




**వరంగల్** :వరంగల్ (మామనూరు) ఎయిర్‌పోర్టు అభివృద్ధి పనుల్లో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మొదటి దశ పనులకు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి కాంట్రాక్టు సంస్థను ఖరారు చేసింది. ఎయిర్‌పోర్టుకు కొత్తగా సేకరించిన భూమికి రక్షణ గోడ (బౌండరీ వాల్) నిర్మించే పనులను హైదరాబాద్‌కు చెందిన సైదాక్స్ ఇంజనీర్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ దక్కించుకుంది.ఈ కాంట్రాక్టును సెప్టెంబర్ 29న ఖరారు చేశారు. ఈ పనుల కోసం ఏఏఐ రూ.21.39 కోట్లను అంచనా వ్యయంగా నిర్ణయించగా, సైదాక్స్ సంస్థ కేవలం రూ.13.28 కోట్లకే పనులు పూర్తి చేస్తామని బిడ్ దాఖలు చేసింది. ఇది అంచనా వ్యయం కంటే 37.89 శాతం తక్కువ. దీనివల్ల ప్రభుత్వానికి దాదాపు రూ.8.10 కోట్లు ఆదా కానుంది.కాంట్రాక్టు ప్రకారం, కొత్తగా సేకరించిన 283 ఎకరాల భూమి చుట్టూ ప్రీకాస్ట్ బౌండరీ వాల్ నిర్మించడంతో పాటు, పాత ప్రహరీ ఎత్తును కూడా పెంచనున్నారు. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) నిబంధనలకు అనుగుణంగా ఈ పనులు జరుగుతాయి. అక్టోబర్ 9న పనులు ప్రారంభించి, 15 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒప్పందం ప్రకారం, అక్టోబర్ 14లోపు సైదాక్స్ కంపెనీ ప్రతినిధులు హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టులోని ఏఏఐ కార్యాలయంలో అధికారిక ఒప్పందంపై సంతకాలు చేయాలి.

## కాంగ్రెస్ పని అయిపోయిందనడానికి సంకేతం ఇదే



**హైదరాబాద్:**సాధారణంగా ఎప్పుడైనా ప్రతిపక్షం నుంచి అధికారంవైపు పోతరు.. ఇంకా ఎన్నికలు రెండేళ్లున్నాయి. కానీ ఇప్పుడే కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతోంది. ఇది దేనికి సంకేతం ఇక కాంగ్రెస్ పని అయిపోయిందన్నారు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు . నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీ చేరారు. వారికి హరీశ్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడేళ్లవుతోంది.. వీళ్లవి ఉత్తుత్త మాటలే తప్ప చేతలేవి లేవని మనసున పట్టింది. ఈ రోడ్లు కూడా వేయడానికి చేతనైతలేదు.. కొత్తరోడ్డు కాదు.. ఉన్న రోడ్డుకు పొక్కలు పడితే డాంబర్ పోయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడేళ్లయింది. ఆనాడు కేసీఆర్ రోడ్డు వేయిస్తే బొక్కలు పడితే డాంబర్ పోసే తెలివిలేదు ప్రభుత్వానికి అన్నారు. ఇందులో ఉంటే కూడా దండగే..దీంతో కాంగ్రెసోళ్లమని చెప్పుకుందామంటే వాళ్లకు భయమైతుందన్నారు.

## సంకపల్లిలోని 45 ఇండ్లకు పరిహారం ఎప్పుడు ఇస్తారు



**వేములవాడ:** వేములవాడలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. సిరిసిల్లలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఆది శ్రీనివాస్‌కు వాక్చాతుర్యం, మాట్లాడే ప్రతిభ ఉన్నప్పటికీ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆ స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదని చల్మెడ విమర్శిం చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పకుండా ఇతర అంశాలను తెరపైకి తీసుకురావడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.చల్మెడ మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్యలను ప్రస్తావిస్తూ.. గతంలో సంకపల్లి వంటి గ్రామాల్లో అప్పటి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యటించిన సందర్భంగా నిర్వాసితులకు రూ.5.04 లక్షల పరిహారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.మిడ్ మానేరు సమస్యలు 2005--06 కాలం నుంచే కొనసాగుతున్నాయి. 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వాసితులకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొని ప్రాజెక్టును పూర్తి చేసింది. ఇప్పుడు మిగిలిన సమస్యల పరిష్కారంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలి అని చల్మెడ అన్నారు.

## కనీస ఛార్జీలు పెరిగాయ్ - ఇకనైనా ఆటో అన్న 'మీటరు' వేసేనా

**హైదరాబాద్:** ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఆటోలు, బైకులు, క్యాబ్?లలో సులభంగా ప్రయాణిస్తున్నాం. పైగా ఓలా, ఊబర్, ర్యాపిడో వంటి యాప్‌లు అందుబాటులోకి రావడంతో ప్రయాణం మరింత సులభతరమైంది. అయితే గతంలో హైదరాబాద్‌లో ఒక చోట నుంచి మరో ప్రాంతానికి వెళ్లాలంటే ఆటోలనే ఆశ్రయించేవారు. ముందుగా మీటరా, లేదా మీటరు లేకుండానా అని డ్రైవర్‌తో ప్రయాణికులు మాట్లాడుకునే వారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఈ సంప్రదాయం పూర్తిగా కనుమరుగైపోయింది.ప్రధానంగా సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో ఆటోలు బుక్ చేసుకునేందుకు యాప్?లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో నేటి జెన్ ఆల్ఫా తరానికి ఆటో మీటర్ అంటే ఏమిటో కూడా తెలియడం లేదు. నేడు నగరంలో ఉన్న ఆటోల్లో దాదాపుగా ఇవి కనుమరుగయ్యాయి. ఇదిలా ఉండగా ఆటోల కనీస ఛార్జీలు పెంచుతూ రవాణా శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ మీటర్ల అంశం మరోసారి చర్చల్లోకి వచ్చింది. ప్రస్తుతం నగరవ్యాప్తంగా సుమారు 1.09 లక్షల ఆటోలు తిరుగుతున్నాయి.ఉన్నా పనిచేయవు, చేసినా వేయరునగరంలోని ఆటో ఛార్జీలు పెంచక సుమరు పుష్కర కాలం అవుతోందని ఆటో డ్రైవర్లు చెబుతున్నారు. మీటర్లు ఉన్నప్పటికీ అవి కేవలం అలంకారప్రాయంగా మార్చారని అంటున్నారు. చాలా వరకు నిర్దిష్ట దూరానికి తగిన ఛార్జీలు వసూళ్లు చేస్తున్నారు. యాప్?ల వినియోగం పెరగడంతో ప్రయాణికులకు కూడా మీటర్లు అవసరం అంతగా లేకపోయింది. నేడు వెళ్లాల్సిన దూరం యాప్?లో చూసుకొని ఆటో, క్యాబ్, బైక్‌ల ఛార్జీలు చూసుకొని ఉత్తమమైన దానిని ఎంచుకొని బుక్ చేస్తున్నారు.పక్కాగా అమలు చేస్తేనే మేలుపెంచిన ఆటో ఛార్జీలపై ప్రయాణికులు స్పందిస్తున్నారు. పెంచిన ధరలను ఆటోవాలాలు ఎప్పటి నుంచో అమలు చేస్తున్నారని చెబుతున్నారు. మరి కొన్ని చోట్లైతే సాధారణ ఛార్జీల కంటే ఎక్కువగానే వసూలు చేస్తున్నారని అంటున్నారు. అయితే మీటర్?ను పక్కాగా అమలు చేస్తే ప్రయాణికులకు మేలు కలుగుతుందని సూచిస్తున్నారు."ప్రస్తుతం ఛార్జీలు ఓ కొలిక్కి వచ్చాయి. మరో మూడు నెలల్లో ఆటోలన్నీ డిజిటల్? మీటర్లు పెట్టుకోవాలి. దీనిపై విధి విధానాలను త్వరలో వెల్లడిస్తాం. ఫిట్‌నెస్‌కు ముందు తూనికల కొలతల అధికారులు పరిశీలించి మీటర్ లాక్ తీసి ఆటోకు బిగించి ధ్రువీకరిస్తారు. ఆ తర్వాతే ఫిట్‌నెస్ పూర్తవుతుంది" – వెంకటరమణ, జేటీసీ

ప్రయాణికులూ సహకరించాలిదశాబ్ద కాలం తర్వాత ఆటో ఛార్జీలు పెరిగాయని ఆటో సంఘాల ఐకాస నేత సత్తిరెడ్డి పేర్కొన్నారు. దీనికి ప్రయాణికులు సహకరించాలని కోరారు. ఆటో డ్రైవర్లు సాధ్యమైనంత త్వరగా మీటర్లు బిగించుకునేలా చేస్తామన్నారు. యాప్ సేవలు వాడుకున్నా మీటర్లతో ఎలాంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు.ఆటో కనీస ఛార్జ్ రూ.30తెలంగాణలో ఆటో ఛార్జీలు పెంచుతూ రవాణా శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సుమారు పన్నెండు

## 'పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి'




**నల్గొండ రూరల్, అక్టోబర్ 03 :** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ మాదిగ సైన్యం (టీఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కత్తుల రవన్న మాదిగ డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌లు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నల్లగొండలోని తెలంగాణ మాదిగ సైన్యం జిల్లా కార్యాలయంలో శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ మాదిగ సైన్యం సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల కోసం అద్దె హాస్టల్ భవనాలపై ఆధారపడకుండా సొంత భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఎంఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొడతాల నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి నక్కల సైదులు, జిల్లా అధ్యక్షుడు నరసింహ, టీఎంఎస్ నాయకులు పెదమం శివ, గిరి, చందు, మోహన్ పాల్గొన్నారు.

## తెలంగాణలో స్థానికత అంశం - మరోసారి స్పష్టత ఇచ్చిన సుప్రీంకోర్టు



**హైదరాబాద్ :**తెలంగాణ స్థానికత విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరో సారి స్పష్టత ఇచ్చింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాల్సిందేనని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ బెంచ్ ఇచ్చిన తీర్పును పునరుద్ఘాటించింది. తెలంగాణ స్థానిక రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యాభ్యాసం తప్పనిసరి నిబంధనను సవాల్ చేస్తూ జెల్ల అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. నిబంధన ఏకపక్షంగా ఉందన్న పిటిషనర్? వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం కొట్టివేసింది. ఎంబీబీఎస్ అర్హత పరీక్ష(నీట్)కు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదువుకుంటేనే స్థానికత వర్తిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో గతంలో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోను మరోసారి అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది.అసలు కథ మొదలైంది ఇక్కడ : వైద్య విద్యలో స్థానిక కోటా కింద ప్రవేశాలు పొందాలనుకున్న విద్యార్థులు నీట్ రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు స్వరాష్ట్రం తెలంగాణలో చదివి ఉండాలని ప్రభుత్వం గతంలో ఉత్తర్వులను జారీ చేసింది. అప్పుడే కొంతమంది విద్యార్థులు ఈ అంశంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్? దాఖలు చేయగా, నిబంధనలను తప్పుబడుతూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.దీనిపై తెలంగాణ ప్రభుత్వం నేరుగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. ఈ కేసు విచారణను చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌చంద్రన్‌ల ధర్మాసనం అన్ని అంశాలను పరిగణించి కొద్ది రోజుల పాటు తీర్పును రిజర్వ్ చేసింది. ఆగస్టు 05న వాదనలను విన్న అనంతరం విచారణను ముగిస్తున్నట్లు తెలిపిన న్యాయస్థానం, ఇంకేమైనా వాదనలుంటే ఆగస్టు 8లోపు లిఖితపూర్వకంగా సమర్పించాలని ఇరు వర్గాలను ఆదేశించింది.ప్రభుత్వంపై సీజేఐ ఆగ్రహం : స్థానికత సమస్యకు ప్రభుత్వమే పరిష్కార మార్గాలను చూపాలని, లేదంటే పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని జస్టిస్ గవాయ్ విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై ఘాటుగా స్పందించారు. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణన్ పరిష్కార మార్గాలు చెప్పకుండా తాము వాదనలు వినిపించాలనుకుంటున్నట్లు ధర్మాసనంతో చెప్పారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# టాలీవుడ్ క్రేజీ హీరోయిన్.. డ్యాన్స్ కూడా ఇరగదీస్తుంది



పై ఫోటోలో కనిపిస్తోన్న స్కూల్ అమ్మాయిని గుర్తు పట్టారా? చేతిలో ఉన్న బోర్డు చూస్తుంటే హైదరాబాదీ అమ్మాయే అనిపిస్తోంది కదా.. అవును ఈ బ్యూటీ పక్కా తెలుగమ్మాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా వెలుగొందుతోంది. కేవలం యాక్టింగ్ ఒక్కటే కాదు డ్యాన్స్ లోనూ ఇరగ దీస్తోంది అందాల తార. ఈ బ్యూటీ డ్యాన్సింగ్ స్కిల్స్ చూసి ఏకంగా మెగాస్టార్ చిరంజీవి సినిమాలో ఛాన్స్ వచ్చిందట. అయితే వివిధ కారణాలతో ఆ ఛాన్స్ ను మిస్ చేసుకుంది. ఇటీవల మెగాస్టార్ చిరంజీవే స్వయంగా ఈ విషయాన్ని బయట పెట్టారు. దీంతో ఈ అమ్మడి పేరు తెగ మార్మోగిపోయింది. ఈ బ్యూటీ డ్యాన్సింగ్ స్కిల్స్ చూసి ఏకంగా మెగాస్టార్ చిరంజీవి సినిమాలో ఛాన్స్ వచ్చిందట. అయితే వివిధ కారణాలతో ఆ ఛాన్స్ ను మిస్ చేసుకుంది. ఇటీవల మెగాస్టార్ చిరంజీవే స్వయంగా ఈ విషయాన్ని బయట పెట్టారు. దీంతో ఈ అమ్మడి పేరు తెగ మార్మోగిపోయింది. ఈ పాటికే అర్థమై ఉంటుంది.. మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో! యస్.. ఇందులో ఉన్నది మరెవరో కాదు హైదరాబాదీ బ్యూటీ ఫరియా అబ్దుల్లా. సందీప్ కిషన్ తో కలిసి ఆమె నటించిన సిగ్మా సినిమా ఇవాళ (అక్టోబర్ 02) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో చిట్టీకి సంబంధించిన చిన్ననాటి ఫొటోలు, వీడియోలు ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి. ఈ పాటికే అర్థమై ఉంటుంది.. మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో! యస్.. ఇందులో ఉన్నది మరెవరో కాదు హైదరాబాదీ బ్యూటీ ఫరియా అబ్దుల్లా. సందీప్ కిషన్ తో కలిసి ఆమె నటించిన సిగ్మా సినిమా ఇవాళ (అక్టోబర్ 02) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో చిట్టీకి సంబంధించిన చిన్ననాటి ఫొటోలు, వీడియోలు ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి. కాగా హైదరాబాద్‌లోని ఒక ముస్లిం కుటుంబంలో జన్మించింది ఫరియా. విద్యాభ్యాసమంతా ఇక్కడే పూర్తి చేసింది. హైదరాబాద్‌లోని లయోలా అకాడమీ డిగ్రీ పీజీలో గ్రాడ్యుయేషన్ వేడుకల్లో ఫరియాను చూసిన కల్కి డైరెక్టర్ జాతి రత్నాలు సినిమాలో ఆమెను కథానాయికగా ఎంపిక చేశాడు.కాగా హైదరాబాద్‌లోని ఒక ముస్లిం కుటుంబంలో జన్మించింది ఫరియా. విద్యాభ్యాసమంతా ఇక్కడే పూర్తి చేసింది. హైదరాబాద్‌లోని లయోలా అకాడమీ డిగ్రీ పీజీలో గ్రాడ్యుయేషన్ వేడుకల్లో ఫరియాను చూసిన కల్కి డైరెక్టర్ జాతి రత్నాలు సినిమాలో ఆమెను కథానాయికగా ఎంపిక చేశాడు. జాతి రత్నాలు హిట్ తర్వాత మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, బంగర్రాజు, లైక్ షేర్ సబ్ స్క్రైబ్, రావణాసుర, ఆ ఒక్కటి అడక్కు, కల్కి 2898 ఏడీ, మత్తు వదలరా 2, గుర్రం పాపి రెడ్డి, అనగనగా ఒక రాజు, గాయపడ్డ సింహం తదితర సినిమాల్లో నటించింది ఫరియా.జాతి రత్నాలు హిట్ తర్వాత మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, బంగర్రాజు, లైక్ షేర్ సబ్ స్క్రైబ్, రావణాసుర, ఆ ఒక్కటి అడక్కు, కల్కి 2898 ఏడీ, మత్తు వదలరా 2, గుర్రం పాపి రెడ్డి, అనగనగా ఒక రాజు, గాయపడ్డ సింహం తదితర సినిమాల్లో నటించింది ఫరియా. ఇప్పుడు సిగ్మా అనే మరో కొత్త సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చిందీ అందాల తార. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యాడు. మనీ హీస్ట్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో సందీప్ కిషన్ హీరోగా నటించాడు.
ఇప్పుడు సిగ్మా అనే మరో కొత్త సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చిందీ అందాల తార. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యాడు. మనీ హీస్ట్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో సందీప్ కిషన్ హీరోగా నటించాడు.



మాస్ మహారాజా రవితేజ కెరీర్‌లో ప్రత్యేకంగా గుర్తుండిపోయే చిత్రాల్లో 'మిరపకాయ్' ఒకటి. హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా 2011లో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. రవితేజ తనదైన ఎనర్జిటిక్

# బాబోయ్.. మిరపకాయ్ హీరోయిన్ ఎంత మారిపోయింది

పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకోగా.. ఈ సినిమాలో రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేథ్ హీరోయిన్లుగా నటించారు. 'మిరపకాయ్' తర్వాత దీక్షా సేథ్‌కు తెలుగులో మరిన్ని అవకాశాలు వచ్చాయిఅంతకుముందే 'వేదం' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. అయితే కెరీర్‌లో ఎక్కువ కాలం కొనసాగకుండా క్రమంగా సినిమాలకు దూరమైంది. తెలుగులో ఆమె చివరిగా 'రెబెల్' సినిమాలో కనిపించింది. అనంతరం హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమాలు చేసింది. అయితే 2017 తర్వాత దీక్షా సేథ్ సినిమాల్లో పెద్దగా కనిపించలేదు. కొత్త ప్రాజెక్టులకు సైన్ చేస్తున్నట్లు కూడా ఎలాంటి అధికారిక సమాచారం లేకపోవడంతో.. ఆమె పూర్తిగా నటనకు దూరంగా ఉన్నట్టుగా తెలుస్తోంది.అంతకుముందే 'వేదం' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. అయితే

# కొండగట్టు అంజన్నను దర్శించుకుని.. హనుమాన్ దీక్షను స్వీకరించిన హీరో వరుణ్ తేజ్



టాలీవుడ్ హీరో, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హనుమాన్ దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదివారం (సెప్టెంబర్ 27) కొండగట్టు అంజన్న దేవాలయానికి వెళ్లిన అతను అక్కడ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు వరుణ్ కు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే దర్శనానంతరం అతనికి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందజేశారు. కాగా వరుణ్ తేజ్ తో పాటు కొరియన్ కనకరాజు సినిమా దర్శకుడు మేర్లపాక గాంధీ, ప్రముఖ హాస్య నటుడు సత్య కూడా అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ దీక్షను స్వీకరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. కాగా ఈ ముగ్గురి కాంబినేషన్ లో ఇటీవలే కొరియన్ కనకరాజు అనే సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్టు 7న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. ముఖ్యంగా వరుస పరాజయాలతో సతమతమవుతోన్న వరుణ్ కు ఒక బిగ్ రిలీఫ్ ఇచ్చింది. అలాగే డైరెక్టర్ మేర్లపాక గాంధీకి కూడా ఈ మూవీ ఒక మంచి సాలిడ్ హిట్ అందించింది. ఇక ఎప్పటిలాగే కమెడియన్ సత్య తనదైన నటనతో అదరగొట్టాడు. ఈ నేపథ్యంలో ముగ్గురూ కలిసి ఒకేసారి కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. అలాగే హనుమాన్ దీక్షను స్వీకరించారు.కాగా థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన కొరియన్ కనకరాజు సినిమా ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో సెప్టెంబర్ 4 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఇక కొరియన్ కనకరాజు తర్వాత బరి అనే సినిమా చేయనున్నాడు వరుణ్ తేజ్. కమిటీ కుర్రాళ్లు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న డైరెక్టర్ యదు వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. వాలీబాల్ నేపథ్యంలో స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా ఈ మూవీ తెరకెక్కనుంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక స్వయంగా



ఈవీవీ సత్యనారాయణ బోల్డ్ అండ్ రియలిస్టిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కించిన సినిమా 'ఆరుగురు పతివ్రతలు'. 2004లో రిలీజైన ఈ మూవీ అప్పట్లో ఓ టాలీవుడ్ లో సెన్సేషన్ గా నిలిచింది.. అప్పటివరకు ఎక్కువగా ఫ్యామిలీ, కామెడీ సినిమాలతో తెరకెక్కించిన డైరెక్టర్ ఈవీవీ సత్య నారాయణ ఈ బోల్డ్ మూవీని తెరకెక్కించడం గమనార్హం. ఈ సినిమాకు కేవలం డైరెక్టర్ గానే కాదు నిర్మాతగానూ వ్యవహరించారు ఈవీవీ. కల్ట్ ఫాలోయింగ్‌తో పాటు సెపరేట్ ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్న ఈ సినిమా థియేటర్లలో మళ్లీ రిలీజ్ కానుంది. ఈ మేరకు అధికారిక ప్రకటన వచ్చేసింది. 'ఆరుగురు పతివ్రతలు' మూవీని 4ఖ వెర్షన్‌లో అక్టోబర్ 29 (గురువారం) మళ్లీ రీ రిలీజ్ చేయనున్నారు. ఈ మేరకు స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ బోల్డ్ సినిమాలో సినిమాలో దాదాపు 40 మంది కొత్త వారు నటించడం విశేషం. అమృత, లహరి, చలపతి రావు, ఎల్‌బీ శ్రీరామ్, శ్రీకృష్ణ కౌశిక్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. భార్యాభర్తల మధ్య అనుబంధం, వివాహేతర సంబంధాలు, లైంగిక సమస్యలు, బలవంతపు పెళ్లిళ్లు, సైకోలాంటి భర్తల సైకాలజీ, లవ్, ఎమోషన్స్ వంటి అంశాలను ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టు చూపించారు డైరెక్టర్ ఈవీవీ. మరి అప్పట్లో ఓ మోస్తరుగా ఆడిన ఈ ఆరుగురు పతివ్రతలు సినిమా రీ రిలీజ్ లో ఏ మేర ఆకట్టుకుంటుందో చూడాలి.ఆరుగురు పతివ్రతలు సినిమా విషయానికి వస్తే.. పదో తరగతిలో కలిసి చదువుకున్న

# ఆరుగురు పతివ్రతలు' మళ్లీ వస్తున్నారు



# 'సిగ్మా' సినిమా రివ్యూ..

కథచనిపోయిన తన తల్లి కోరిక మేరకు గురు (సందీప్ కిషన్) తమ పాత ఇంట్లోనే ఉంటూ ఆమె మొదలుపెట్టిన ఒక ఉచిత గ్రంథాలయాన్ని నడుపుతుంటాడు. కానీ తండ్రి చేసిన అప్పుల వల్ల అతనికి కష్టాలు మొదలవుతాయి. ఆ ఇంటిని లాక్కోవడానికి వడ్డీ వ్యాపారులు గురు మీద బాగా ఒత్తిడి తెస్తుంటారు. ఆ అప్పులు తీర్చడానికి అతను రకరకాల దారులు వెతుకుతూ, చరిత్ర నేపథ్యంతో ఒక పాడ్‌కాస్ట్ స్టార్ట్ చేస్తాడు. అందుకోసం ఆర్జే సామ్ (ఫరియా అబ్దుల్లా) వాయిస్ బాగుంటుందని ఆమెను కలుస్తాడు. మరోవైపు డ్రగ్స్, క్యాసినో దందాలు చేసే కొట్లపాటి వీరయ్య రెడ్డి (సంపత్ రాజ్) అనే గ్యాంగ్‌స్టర్ భారీగా బ్లాక్ మనీ కూడబెడతాడు. తన కష్టాలు తీర్చుకోవడానికి గురు ఆ క్యాసినోకు వెళ్లి మోసపోతాడు. ఆ తర్వాత అనుకోకుండా ఒక పెద్ద దొంగతనం ప్లాన్‌లో ఇరుక్కుంటాడు. అసలు ఆ భారీ కుట్ర ఏంటి, కోట్లాది రూపాయలున్న లాకర్‌కు సంబంధించిన తాళం చెవి కోసం జరిగే పోరాటంలో గురు ఎలా బయటపడ్డాడు, తన అప్పులు తీర్చుకున్నాడా లేదా అనేది మిగిలిన స్టోరీ.కథనం:తమి సూపర్ స్టార్, ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్ కొడుకు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న సినిమా కావడంతో దీనిపై మంచి అంచనాలే ఉన్నాయి. ఒక సామాన్యుడు భారీ దొంగతనం వ్యవహారంలో ఇరుక్కోవడం అనే పాయింట్ బాగానే ఉంది. హాలీవుడ్ తరహాలో క్యారెక్టర్లను కామిక్ బుక్ స్టైల్‌లో ఇంట్రడ్యూస్ చేసిన విధానం దర్శకుడి టేకింగ్‌ను చూపిస్తుంది. అయితే ఫస్ట్ హాఫ్‌లో హీరో అప్పుల బాధలు, లైబ్రరీ కష్టాలు చూపిస్తూ కథను కాస్త నెమ్మదిగా నడిపించారు. ఇంటర్వెల్ ఫైట్, సెకండాఫ్ వేగం పెరిగినప్పటికీ యాక్షన్ సీన్స్ అనుకున్న స్థాయిలో పేలలేదు. ముఖ్యంగా ఇలాంటి హీస్ట్ థ్రిల్లర్స్‌కు లాజిక్స్ చాలా అవసరం. 2026లో బయోమెట్రిక్, హైటెక్ సెక్యూరిటీ వదిలేసి కోట్లాది రూపాయల నిధిని కాపాడటానికి ఒక మామూలు తాళం చెవి వాడటం ఏమాత్రం కన్విన్సింగ్‌గా లేదు. బత్తా లాంటి సినిమాల్లో చిన్న లాక్స్‌తోనే ఎంతగా సస్పెన్స్ క్రియేట్ చేయొచ్చో చూపించారు. ఇక్కడ మాత్రం లాజిక్ మిస్సయింది. అలాగే ఫైట్లలో తుపాకులు ఉన్నా కూడా కత్తులతో దాడులు చేసుకోవడం లాంటివి నమ్మశక్యంగా అనిపించవు. హాలీవుడ్ స్టైల్లో ఒక ఫిమేల్ క్యారెక్టర్‌ను మోసం, నమ్మకద్రోహం చేసేలా డిజైన్ చేసినా దాన్ని కూడా తెరపై సరిగ్గా ఎగ్జిక్యూట్ చేయలేకపోయారు. దర్శకుడు ఆలోచనలు బాగున్నా, రాసుకున్న స్క్రీన్ ప్లేలో నిలకడ లోపించడం సినిమాకు ప్రధాన మైనస్. లాజిక్స్ పక్కనపెడితే ఒక యాక్షన్ థ్రిల్లర్‌గా కొన్ని చోట్ల బాగానే వర్కవుట్ అయింది. ఏదో విజయ్ వీరాభిమానులకు సంజయ్ ఎలా డైరెక్ట్ చేసాడో తెలుసుకుందాం అనుకుంటే ఓసారి ట్రయల్ వేయొచ్చు.నటీనటులు:గురు పాత్రలో సందీప్ కిషన్ బాగున్నాడు.. తన యాటిట్యూడ్, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాకు బాగా ప్లస్ అయ్యాయి. ఆర్జే సామ్‌గా నటించిన ఫరియా అబ్దుల్లా కు కోలీవుడ్‌లో ఇది మంచి ఎంట్రీ అని చెప్పొచ్చు. తన లుక్స్, నటనతో ఆకట్టుకుంది. రాజు సుందరం తెరపై కనిపించిన కాసేపు

# ఓటీటీలో ట్రెండ్ అవుతోన్న రేణూ దేశాయ్



సాధారణంగా కాశీ వెళ్లొచ్చిన వాళ్లు.. "కాశీలో అది వదిలిపెట్టాం, ఇది వదిలిపెట్టాం" అని చెబుతుంటారు. కానీ దర్శకుడు యమునా కిశోర్ గారు కాశీని చూసిన కోణం చాలా లోతైనది. "కాశీ మన నుంచి ఏమీ తీసుకోదు.. మన గుండెల్లో ఉన్న బాధను మాత్రమే తీసుకుంటుంది, తిరిగి మనకు స్వచ్ఛమైన సంతోషాన్ని ఇస్తుంది" అనే ఒక అద్భుతమైన తాత్విక థీమ్‌తో ఆయన కాశీ మజిలీ సినిమాను మలిచారు. మనిషి అంతరంగాన్ని ఆవిష్కరించే ఈ గొప్ప ఆలోచనే నేడు విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. తన 'డ్రీమ్ మర్చంట్స్' సంస్థ ద్వారా ఇప్పటివరకు 600కు పైగా అడ్వర్టైజ్‌మెంట్‌లను (యాడ్ ఫిల్మ్స్) రూపొందించిన అపారమైన అనుభవం దర్శకుడు డి. యమునా కిశోర్ గారి సొంతం. నిరంతరం గ్లామర్, హంగులతో కలర్‌ఫుల్‌గా ఉండే ఆ యాడ్ ప్రపంచం నుంచి కాసేపు బయటికి వచ్చి.. పూర్తిగా ఆధ్యాత్మిక వాసనలు గుబాళించేలా, మనసుకు హత్తుకునేలా ఈ సినిమా తీయడం ఆయనలోని అసలైన సృజనాత్మకతకు, వైవిధ్యానికి నిదర్శనం.రేణు దేశాయ్, శంకర్ ఇందుచూడన్ ప్రధాన పాత్రల్లో సహజమైన నటనతో ఆకట్టుకున్న ఈ సినిమా కోసం, దివంగత మహాకవి శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు రాసిన ఒక అపురూపమైన పాటను ఉపయోగించారు. కథలోని ఆత్మను ప్రేక్షకుడి గుండెల్లోకి చేర్చడానికి సిరివెన్నెల గారి సాహిత్యాన్ని ఎంచుకోవడం,

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224